RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 156 | బుధవారం, 25 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

## సర్వే ఆధారంగా పథకాలు

- తెలంగాణ కులగణన డేటా అధికారులకు
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- కుటుంబాల గణన సమయంలో సేకరించిన భారీ డేటాను విశ్లేషించి ఫలితంగా వారికి తగిన పథకాలను రూపొందించాలి
- రాష్ట్రవ్యాప్తంగా 1.13 కోట్ల మంది కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి అధికారులు ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి
- దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న వారి సమగ్ర మదింపును సిద్ధం చేయడానికి కూడా ఈ డేటా అధికారులకు సహాయపడుతుంది.



హైదరాబాద్

ప్రజల అవసరాలపై మెరుగైన అవగాహన పొందడానికి రాష్ట్రవ్యాప్తంగా కుటుంబాల గణన సమయంలో సేకరించిన భారీ డేటాను విశ్లేషించి ఫలితంగా వారికి తగిన పథకాలను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా కనీసం 1.13 కోట్ల మంది కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి అధికారులు ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. కుల గణన కాకుండా, సిబ్బంది ప్రజల ఆర్థిక స్థితి, సామాజిక సౌకర్యాల డేటాను కూడా సేకరించారు. డేటా విశ్లేషణ అనేది పరిస్థితి యొక్క స్థూల చిత్రాన్ని అర్థం చేసుకోవడానికి వివిధ వర్గాల కింద ముడి సమాచారాన్ని వేరు చేయడం. డేటా ఆధారంగా, ఆరు హామీలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, అర్హులైన అభ్యర్థులను గుర్తించి, వారికి కొత్త సంవత్సరం నుండి మెరుగైన సామాజిక ప్రయోజనాలను అందించడానికి సిద్ధంగా ఉంది. డేటాను విశ్లేషించేందుకు ప్రభుత్వం సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తోంది. వెనుకబడిన తరగతి వర్గాలు, వారి ఉప కులాల నుండి వచ్చిన వ్యక్తుల

## రెవ్వెన్యూ శాఖలోకి మళ్లీ జేఆర్వోలు..

- అన్ని గ్రామాల్లో 10,911 పోస్టుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్
- గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆ దిశగా చర్యలకు ఉపక్రమించింది.
- ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉండేలా 'జూనియర్ రెవెన్యూ అధికారి (జేఆర్ఓ)' పేరిట పోస్టులను భర్తీ

## ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

- ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినప్పటికీ 20 లక్షల ఇళ్లు నిర్మిస్తాం!
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేలో వేగం పెరిగింది
- 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుంది
- సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం
- తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టింది

ఖమ్మం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని, అయినప్పటికీ తాము నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లను నిర్మించి తీరుతామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొత్త ఏడాదిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి



## కేసీఆర్, హరీశ్‌రావుకు ఊరట

సెషన్స్ కోర్టు ఆదేశాలను సస్పెండ్ చేసిన హైకోర్టు

భూపాలపల్లి జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సస్పెండ్ చేసిన హైకోర్టు

విచారణ జనవరి 7కు వాయిదా

## వచ్చే నెల 9న జేపీసీ మీటింగ్




- 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లుపై తొలిసారి సమావేశం
- కమిటీ ఛైరపర్సన్‌తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరు
- కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు వెల్లడి



## ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్

- ఆర్థిక నిపుణులతో ప్రధాని భేటీ..!
- ఫిబ్రవరి 1న లోక్‌సభలో 2025-26 బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెటనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- భారతదేశ 2024-25 ఆర్థిక వృద్ధి మందగమనం నేపథ్యంలో ప్రధాని సమావేశం
- ఆర్‌బీఐ, రేటింగ్ ఏజెన్సీల అంచనాల కంటే ఘోరంగా తగ్గింది
- గతేడాది ఇదే త్రైమాసికంలో జిడిపి ఏకంగా 8.1 శాతం పెరుగుదల చోటుచేసుకుంది
- అంచనాలకు మంచి జీడీపీ పతనమైంది
- రాబోయే బడ్జెట్‌లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం ప్రోత్సాహకాలు



## వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది

- మధ్యప్రదేశ్‌లోని కజురహో-ఉత్తరప్రదేశ్‌లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజులపాటు ట్రయల్‌రన్
- వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు
- కాగా ఈ రైలు వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ రైల్వే భావిస్తున్నది.

## దేశ ప్రజల గుండెల్లో గాయమైంది

- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్
- రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయి
- అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైంది
- అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నాం
- రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం



హైదరాబాద్

దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం నాడు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరబాద్ కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా .



## అల్లు అర్జున్‌పై ప్రశ్నల వర్షం

- నోరు విప్పని అల్లు అర్జున్
- సంధ్య థియేటర్ కేసులో ఏ18గా మైత్రీ మూవీస్... నిందితుల జాబితా ఇదే!
- ఏ-1 నుంచి ఏ-8 వరకు సంధ్య థియేటర్ యాజమాన్యం
- ఏ-11గా అల్లు అర్జున్ పేరు
- ఏ-12 నుంచి ఏ-17 మధ్య అల్లు అర్జున్ సెక్యూరిటీ టీమ్

హైదరాబాద్

ప్రస్తుతం ఇండస్ట్రీలో అల్లు అర్జున్ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. 'పుష్ప 2' ప్రీమియర్ల సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాట ఓ మహిళ ప్రాణాలను బలిగొన్న సంగతి తెలిసిందే. ఈ కేసు అల్లు అర్జున్ మెడకు చుట్టుకుంది. సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచినప్పటికీ, ఈ కేసు మాత్రం అల్లు అర్జున్ ను వీడకుండా వెంటాడుతూనే ఉంది. ఈ వ్యవహారంలో అల్లు అర్జున్ తప్పు ఏమీ లేదని కొంతమంది అంటుంటే, అంతా అల్లు అర్జున్ వల్లే జరిగిందని మరికొంత మంది అంటున్నారు. ఏదేమైనా ప్రభుత్వం ఈ విషయాన్ని వదిలి పెట్టేలా కనిపించట్లేదు. తాజాగా



## బెలగావి వేదికగా సీడబ్ల్యూసీ సమావేశాలు

- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ వెల్లడి
- ఈ సమావేశాలను నవ్ సత్యాగ్రహ బైఠక్ అని పిలుస్తున్నా
- 27వ తేదీ ఉదయం 11.30 గంటలకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరిట ర్యాలీ
- ఈ ర్యాలీకి ఏఐసీసీ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు
- సమావేశానికి 200 మంది శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్రాల పీసీసీ చీఫ్‌లు, సీఎల్పీ నేతలతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు సైతం హాజరు

తెలంగాణ సేన


# సంపాదకీయం

## పేద వర్గాల గురించిన చర్చ పేరుకే

చట్టసభల్లో చర్చకు రావాల్సిన మరెన్నో కీలక అంశాలు. ప్రజాస్వామ్య పరిరక్షణకు, అవినీతి నిర్మూలనకు, సమానత్వ సాధన, సుపరిపాలన మరెన్నో చట్టాలకోస పదునైన చట్టాలు లేక తప్పించుకునే నేరస్తులను అదుపు చేయలేకపోవడం, రాజ్యాంగంలో రాసుకున్నా సోయి, బాధ్యత లేని కొందరు దుష్ట పాలకుల స్వార్థం కారణంగా సమానత్వం అంతరాలు లేని వ్యవస్థను సామ్యవాదాన్ని అంతిమంగా సమ సమాజాన్ని ఆవిష్కరించు కోలేకపోవడం, ఆదేశిక సూత్రాలలో స్పష్టంగా పాలకులకు ప్రజాధనాన్ని కొద్దిమంది చేతుల్లో పోగు పడకుండా చూడాలని హెచ్చరికలు ఉన్నప్పటికీ ఈ దేశంలో అమలు కావడం లేదు. అంతరాలు భారీగా పెరగడాన్ని గమనించినప్పుడు ప్రస్తుతమున్న వ్యవస్థకు మరింత భిన్నమైన పాలనకు పదునైన చట్టాలు పాలకుల పని పట్టే ఆలోచన యంత్రాంగం అవసరమని తెలుస్తున్నది. అంతే%శీ%దుకు దేశంలోని సామాన్యులు పేద వర్గాల గురించిన చర్చ పేరుకే కానీ ఆచరణలో, బడ్జెట్ అంచనాలు, పంచవర్ష ప్రణాళికలలో 10 శాతం కూడా అమలుకు నోచుకోవడం లేదంటే పాలకులు పేద వర్గాలను ఎంత మోసం చేస్తున్నారో పసిగట్టవలసిన అవసరం చాలా ఉన్నది. ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు మంత్రులు ముఖ్యమంత్రి ప్రధాని వరకు కూడా తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతి సందర్భంలోనూ వివిధ రకాల పేరుతో చేస్తున్న ఖర్చు తడిసి మోపెడు అవుతుంటే ఆ భారాన్ని సామాన్య మధ్యతరగతి పేద వర్గాలు మోయవలసి వస్తున్నది అనే ఆలోచన ఎప్పుడైనా పాలకులకు తట్టిందా? అంతెందుకు సామాన్య ప్రజలు కూడా తోటివాడు బాగుపడితే కష్టపడి చెమటవడిసి సంపాదించుకొని ఉత్పత్తిలో భాగస్వాములై తమ ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుచుకుంటే సహించలేరు కానీ అవినీతి పద్ధతుల్లో అధికారులు ప్రజాప్రతినిధులు ఎందరో అక్రమ మార్గాల ద్వారా భూ కబ్జాల ద్వారా కోట్లు సంపాదించుకుంటే ఇదేమిటి అని ప్రశ్నించ లేకపోవడం కూడా ఈ వ్యవస్థ ఇలాగ ఉండడానికి ప్రధాన కారణం. ఇప్పటికీ చేతివృత్తులతో బతికే వాళ్ళు, చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులు, సంచార జీవులు, వలస కార్మికులు, రోజువారి పనులు చేసుకొని బ్రతికే వాళ్ళు, పెట్టుబడికి లేక ప్రభుత్వ ఉద్యోగం రాక అవకాశాలు లేక స్వయం ఉపాధిని నమ్ముకుని పని చేసుకోవడానికి సిద్ధపడినప్పటికీ భరోసా లేక బికారుల్లాగా తిరుగుతూ పని లేక వస్తులుండి కుటుంబాన్ని సంరక్షించుకోలేక చదువుకు వైద్యానికి ఖర్చులకు లేక ఈ అసమ సమాజంలో కొట్టుమిట్టాడుతున్న కొట్టాది ప్రజల గురించి ఎప్పుడైనా అసెంబ్లీ పార్లమెంట్లలో చర్చ జరిగిందా? “పెన్షన్లు, రాయితీలు, ఆకర్షణ పథకాలు, నగదు బదిలీ వంటి వాటితో ప్రజలను మభ్యపెట్టి ఇదే సుపరిపాలన అంటూ ప్రజలను నమ్మించి రెచ్చగొట్టి యాచకులుగా బానిసలుగా మార్చి తలవంచుకొని ఓటు వేసే ఓటర్లు గా మార్చుకోవడమే నిజంగా పాలకుల దృష్టిలో పరిపాలన అయితే అది అవసరమే లేదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ దేశ సంపద ప్రజలందరికీ సమానంగా చెందాలని, కొద్దిమంది సంపన్నుల చేతిలో ఈ దేశ సంపద బందీ కాకూడదని, అసమానతలు అంతరాలు దోపిడీపీడన ఉండకూడదని, ప్రతి వ్యక్తి మరొకరిని సాటి మనిషిగా చూడగలిగే మానవీయ కోణంలో సామాజిక వ్యవస్థ కొనసాగాలని ఆశిస్తున్నారు. అంతేకాదు ఈ వివక్షత ఇలాగే కొనసాగితే పాలకులను శాసించడానికి వెనుకాడరు అప్పుడు వచ్చే ప్రజా ఉద్యమాలు పోరాటాలు మరింత ఘాటుగా ఉంటాయి. ఇప్పటికే దశాబ్దాల తరబడి పౌర హక్కులు మానవ హక్కుల కార్యకర్తలు మేధావులు బుద్ధి జీవులు ప్రజా సంఘాలు ఉద్యమకారులు అసమానతలు లేని వ్యవస్థ కోసం పోరాడి అలసిపోయి రాజ్య హింసకు బలైన విషయం తెలుసు. కానీ ఓటమి ఎప్పుడు ఓడిపోదని గెలుపుకు పరాకాష్ట అని పాలకులు తెలుసుకుంటే మంచిది.” లెనిన్ అన్నట్టుగా ఓటమి గెలుపుకు తొలిమెట్టు అని అటు పాలకులు గుర్తించాలి. ప్రజలు కూడా తమ ఆత్మ స్థైర్యాన్ని మరింత పెంపొందించుకొని, తగిన చట్టాల కోసం, చట్టసభల సద్వినియోగం కోసం, రాజ్యాధికారంలో వాటా కోసం, అన్ని వర్గాలకు తగిన సామాజిక ప్రయోజనం కోసం, గౌరవంగా ప్రతి కుటుంబానికి స్వేచ్ఛ స్వాతంత్రాలు ఆర్థిక స్వావలంబనకోసం, ప్రజాస్వామిక విలువల నేపథ్యంలో కొత్త తరహా పోరాటానికి సిద్ధం కావాల్సిందే.” కవు లు కళాకారులు మేధావులు, విద్యావంతులు బుద్ధి జీవులు ఉత్పత్తిలో భాగస్వాములయ్యే ప్రతి వర్గం ఈ వైపుగా ఆలోచించి హక్కులకై కల బడుతూనే బాధ్యతలకు నిలబడడం ద్వారా పౌర సమాజాన్ని ప్రతిష్టాత్మకంగా నిలబెట్టుకోవాల్సిన అవసరం చాలా ఉన్నది. చట్టసభల్లో మార్పుల కోసం పోరాటం కూడా అనివార్యం. మరో ప్రపంచం చూడాలంటే పోరాటం కూడా వినూత్నంగా రావాల్సిందే దుర్మార్గులు, నేరస్తులు, ఆగంతకులు, పెట్టుబడిదారీ భూస్వామ్య వ్యవస్థల దోపిడీని అంతం చేయడానికి ప్రజలకు సాధ్యం కావడం లేదంటే పాలకుల అండ కారణంగానే అని గుర్తించాలి. ఓట్లు వేసి గెలిపించి సీట్లలో కూర్చుండబెట్టేది ఓటర్లుగా ఉన్న ప్రజలు అయితే ఎన్నికల తర్వాత ఆ ప్రజలను విస్మరించి తమ సీట్లను చూసుకుంటూ రక్షకులుగా ఉన్నటువంటి పెట్టుబడిదారుల వైపు పాలకులు చూస్తూ మద్దతు ప్రకటించడం కారణంగా సమాజం నేరపూరితంగా మారిపోతున్న విషయాన్ని లోతుగా పరిశీలించి సూటిగా ప్రశ్నించడం వల్ల పాలకులకు కనువిప్పు కలగాలి .”పేదవాడు ప్రభుత్వం దగ్గర రుణం తీసుకుంటే అవమానించడం వేధించడం చివరికి ఆ కుటుంబాన్ని లేకుండా చేస్తున్నటువంటి ప్రభుత్వాలు అధికారులు పెట్టుబడిదారులు మాత్రం రుణాలు తీసుకుంటే ప్రభుత్వం ఎదురేగి స్వాగతం పలికి రుణాలను మాఫీ చేసి వాళ్లను ఇతర దేశాలకు భద్రంగా పంపిస్తున్న ధోరణి ఇంకా నా ఇకపై సాగదు అని నినదించగలిగితే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు “ స్త్రీల వైపు కన్నెత్తి చూస్తే అదే చివరి రోజు అవుతుంది” అన్నట్టు ఈ దేశంలో అవినీతి బంధుప్రీతి ఆగడాలు అకృత్యాలు అత్యాచారాలకు చివరి రోజు కాగలదు”. రైతుల సమస్యల పైన పార్లమెంట్ లోను అసెంబ్లీలోనూ నిరంతరం చర్చ కొనసాగుతున్నది దానికి అభ్యంతరం లేదు కానీ సరైన చట్టాలను తీసుకువచ్చి వాటిని అమలు చేయడం ద్వారా దేశానికి తిండి పెట్టే రైతన్నలకు ఊరట కల్పించవలసిందే అది వారి రాజ్యాంగపరమైన హక్కు. కానీ తోటి సమాజం ఆదరించని, ప్రభుత్వాలు పట్టించుకోని, ఆర్థికంగా అత్యంత హీనస్థాయిలో కొట్టుమిట్టాడుతున్నటువంటి పేద వర్గాలు ఆదివాసులు బడుగు బలహీన వర్గాల గూర్చి నిజంగా చట్టసభల్లో ఎప్పుడైనా చర్చ జరిగిందా? మనం ప్రశ్నించుకోవాలి పాలకులకు కళ్ళు తెరిపించాలి. “ముఖ్యమైనటువంటి చట్టాల రూపకల్పన విషయంలో ప్రజల సమస్యల పైన చర్చిస్తున్న సందర్భంలో కొన్ని రోజులపాటు విస్తృతంగా చర్చించిన దాఖలా లేదు ఇది పాలకుల పక్షాన జరుగుతున్నటువంటి నేరమయ రాజకీయాలకు ప్రతీక అని గతంలో సిజెఐ గా పని చేసినటువంటి ఎన్వి రమణ గారు హెచ్చరించిన విషయాన్ని ఇక్కడ జ్ఞప్తికి చేసుకోవాలి కూడా.” రాజ్యాంగ పీఠికలో న్యాయము, సమానత్వము, స్వేచ్ఛ, సామ్యవాదము, లౌక్యరాజ్యము, సౌభ్రాతృత్వం అని గొప్పగా చెప్పుకున్నాం. అంతటి గొప్పగా సమాజం ఆవిష్కరించబడాలని రాజ్యాంగ నిర్మాత ఆశించినాడు కానీ ఆచరణలో దానికి భిన్నంగా పరిపాలన కొనసాగుతున్నదంటే అదంతా గత 77 ఏళ్ల పాలకుల దుర్మార్గమైన ప్రవృత్తి కారణంగానే అని ఇప్పటికైనా చట్టసభల్లో చర్చ జరగాలి నిలదీయాలి. చట్టసభల సభ్యులు పార్టీ ఏదైనా అందరూ ఒక్కటైతే ప్రజా ప్రతినిధులను ప్రజా క్షేత్రంలో ఎండగట్టాలి .”అవినీతి నిర్మూలనకు సమానత్వాన్ని సాధించడానికి చట్టాలు చేయాల్సినటువంటి సభ్యులే అందుకు సిద్ధంగా లేనప్పుడు తమ బండారం బయటపడుతుందని కాలయాపన చేస్తున్నప్పుడు భిన్నమైన రీతిలో ప్రత్యేక యంత్రాంగాన్ని రూపకల్పన చేయడానికి ఎంతటి స్థాయిలో ఉన్న వారి అవినీతినైనా బట్టబయలు చేయడానికి రాష్ట్రపతి గవర్నర్లు రాజ్యాంగబద్ధంగా స్వయం ప్రతిపత్తి కలిగినటువంటి సుప్రీంకోర్టు ద్వారా ప్రత్యేక యంత్రాంగం రూపకల్పనకు ఏర్పాట్లు జరగాలి.” ఈ ప్రతిపాదనకు రాజకీయ నాయకులు చిత్తశుద్ధి ఉంటే అంగీకరించి తమ పైన ఏ సందర్భంలోనైనా చర్చకు విచారణకు సిద్ధమని ప్రకటిస్తే మంచిది. ఈ దేశంలో విద్య వైద్యం సామాజిక న్యాయం ఉచితంగా అందడం లేదు వీటన్నింటికీ పేద ప్రజలు తమ సంపాదన యావత్తు ఖర్చు చేయడం వలన వాళ్ల నిజ జీవితం రోజురోజు దినదిన గండంగా గడుస్తున్నది. ఉపాధి లేదు పెట్టుబడి సాయం లేదు ఖర్చుకు లేవు ఆ పరిస్థితుల్లో సంఘవిద్రోహశక్తులుగా తయారవుతున్న నేపథ్యాన్ని కూడా పాలకులు గుర్తించడం లేదంటే వాళ్ల స్వప్రయోజనంలో లీనమై ఉన్నట్లే కదా! ఇప్పటికైనా సోయి తెచ్చుకొని ప్రజల కోసం వ్యవసాయదారులు రైతుల మాదిరిగా సమాజంలోని అన్ని వర్గాల సమస్యల పైన చర్చ చేసి పరిష్కారాన్ని చూపగలిగితే సంతోషం .లేకుంటే అంబేద్కర్ గారు చెప్పినట్లు తమకు అనుకూలమైన పాలన కోసం చట్టం కోసం యంత్రాంగం కోసం ప్రజలు పోరాడుతారు అనేది నిజమయ్యే రోజు ఎంతో దూరంలో లేదు.

**వడ్డేపల్లి మల్లేశము 9014206412**
**సామాజిక రాజకీయ విశ్లేషకుడు,**
**అరసం రాష్ట్ర కమిటీ సభ్యుడు**
**హుస్నాబాద్ జిల్లా సిద్దిపేట తెలంగాణ**

# ఆయన రాజనీతిజ్ఞత జాతికి ప్రగతి బాట




ఈ రోజు, డిసెంబర్ 25– మనందరికీ ప్రత్యేకమైన రోజు. దేశ ప్రజలు ప్రియతమ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయీ జీ శతజయంతిని జరుపుకొంటున్న వేళ ఇది. ఆయన ఎంతో మందికి ప్రేరణ ఇస్తూ ఒక రాజనీతికోవిదుడుగా సమున్నత స్థానంలో నిలిచారు. దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపిన మహనీయునిగా అటల్ జీకి మన దేశ ప్రజలు ఎన్నటికీ రుణపడి ఉంటారు. ఆయన 1998లో ప్రధానిగా పదవీప్రమాణం స్వీకరించిన తరుణంలో... మన దేశం రాజకీయ అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతోంది. దాదాపు తొమ్మిదేళ్లలో నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికలు జరగడాన్ని మనం చూశాం. దేశ ప్రజానీకం సహనాన్ని కోల్పోతూ, ఈ ప్రభుత్వాలు వాటి బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగలుగుతాయా? అనే అనుమానంలో పడిపోయారు. ఈ స్థితిని అటల్ జీ మార్చివేసి స్థిరమైన, ప్రభావవంతమైన పాలనను అందించారు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన అటల్‌జీ సామాన్య పౌరుల కష్టాలు అర్థం చేసుకున్నారు. ప్రభుత్వానికి దక్షత ఉంటే ఎంతటి పరివర్తనను తీసుకురావచ్చో ఆయన చేతల్లో చూపించారు. అటల్ జీ నాయకత్వం ఎన్నో రంగాల్లో చాలాకాలం పాటు గణనీయ ప్రభావాన్ని చూపించింది. ఆయన పదవీ కాలంలో సమాచార సాంకేతిక విజ్ఞానం (ఐటీ), టెలికం, కమ్యూనికేషన్స్ రంగాల్లో గొప్ప పురోగతి చోటుచేసుకొంది. యువశక్తి అత్యంత చైతన్యవంతంగా ఉన్న భారత్ వంటి ఒక దేశానికి ఇది చాలా ముఖ్యం. అటల్ జీ నాయకత్వంలో ఏర్పాటైన ఎన్‌డీఏ ప్రభుత్వం టెక్నాలజీని సామాన్య పౌరులకు అందుబాటులోకి తేవడానికి చాలా శ్రద్ధ తీసుకుంది. అదే సమయంలో భారత్‌లో సంధాన సదుపాయాల కల్పన విషయంలోనూ ముందుచూపు కనిపించింది. స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టును ఈనాటికీ చాలా మంది గుర్తు పెట్టుకుంటున్నారు. సామాజిక రంగం విషయానికి వస్తే, సర్వ శిక్షా అభియాన్ వంటి కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రజలకు, ముఖ్యంగా పేదలకూ, సమాజంలో ఆదరణకు నోచుకోకుండా ఉండిపోయిన వర్గాలవారికి ఆధునిక విద్యను అందుబాటులోకి తేగలిగే ఒక భారతదేశాన్ని ఆవిష్కరించాలని అటల్ జీ కన్న కలను గురించి ప్రధానంగా చెబుతుంది.

అలాగే, ఆశ్రిత పక్షపాతం, దశాబ్దాల పాటు ఎదుగూబొదుగూ లేని ఆర్థిక ఆలోచనా విధానాలతో సాగిన దేశంలో... ఆర్థిక పురోగతికి బాటవేసి, అనేక ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టేందుకు ఆయన ఆధ్వర్యంలోని ప్రభుత్వం చొరవ తీసుకుంది. వాజపేయీ అద్భుత నాయకత్వానికో చక్కటి ఉదాహరణ 1998 వేసవిలో జరిగిన ఒక సంఘటనే అందుకు తార్కాణం. ఆయన ప్రభుత్వం మే 11న పదవీ బాధ్యతలు చేపట్టింది. వెనువెంటనే పోఖ్రాన్‌లో అణు పరీక్షలను నిర్వహించింది, ‘ఆపరేషన్ శక్తి’ పేరిట ఈ పరీక్షలు ప్రసిద్ధమయ్యాయి. ఈ పరీక్షలు భారత్ శాస్త్రవేత్తల శక్తిని నిరూపించాయి. భారత్ ఈ రకమైన పరీక్షలను నిర్వహించడమా? అని ప్రపంచం విస్తుపోయింది. ప్రపంచ దేశాలు వాటి ఆగ్రహాన్ని చాలా స్పష్టంగా వ్యక్తం చేశాయి. ఆ సమయంలో ఏ సామాన్య నేత అయినా ఒత్తిడికి తలొగ్గేవారు. కానీ, అటల్ జీ భిన్నమైన వ్యక్తి. అప్పుడు జరిగిందేమిటి? భారత్ దృఢంగా నిలబడటమే కాక, మరో రెండు రోజుల తరువాత అంటే మే 13న రెండో దఫా పరీక్షలు నిర్వహించింది. 11వ తేదీ నాటి పరీక్షలు విజ్ఞానశాస్త్ర నైపుణ్యాన్ని చాటితే, 13వ తేదీన నిర్వహించిన పరీక్షలు నిసలైన నాయకత్వం అంటే ఏమిటో రుజువుచేశాయి. బెదిరింపులకో, ఒత్తిడికో లొంగిపోయే రోజులు గతించిపోయాయని ప్రపంచానికి ఆయన ఒక సందేశాన్ని పంపారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థను, దాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అటల్‌జీ అర్థం చేసుకున్నారు. దేశ రాజకీయాల్లో సంకీర్ణాలను పునర్నిర్వచించిన ఎన్‌డీయేకు అటల్‌జీ నాయకత్వం వహించారు. అందరినీ ఒక్కచోటికి చేర్చి అభివృద్ధి, జాతీయ ప్రగతి, ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చే శక్తిగా ఎన్‌డీయేను తయారుచేశారు. ఆయన రాజకీయ ప్రయాణంలో అడుగడుగునా రాజనీతిజ్ఞత కనిపిస్తుంది. గుప్పెడు మంది ఎంపీలున్న పార్టీకి చెందిన నాయకుడు అయినప్పటికీ ఆయన మాటలు ఆ సమయంలో శక్తిమంతమైన కాంగ్రెస్ పార్టీని గడగడలాడించేవి. ప్రధానమంత్రిగా తనదైన శైలిలో విపక్షాల విమర్శలను తిప్పికొట్టేవారు. అధికారం కోసం ఏనాడూ ఆయన అవకాశవాద రాజకీయాలకు పాల్పడలేదు. 1996లో ప్రతికూల పరిస్థితుల్లో సైతం ఆయన రాజీనామా చేయడానికి మొగ్గు చూపారే తప్ప, ఎలాంటి నీచ రాజకీయాలకు, బేరసారాలకు పాల్పడలేదు.. 1999లో కేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. ఆ సమయంలో జరిగిన అనైతిక రాజకీయాలను సవాలు చేయమని చాలా మంది చెప్పినప్పటికీ ఆయన మాత్రం న్యాయబద్ధంగానే ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. చివరకు అద్భుతమైన ప్రజాతీర్పుతో తిరిగి అధికారాన్ని చేపట్టారు. రాజ్యాంగాన్ని పరిరక్షించే విషయంలో అటల్‌జీ ఉన్నత స్థానంలోనే ఉంటారు. డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదానం ఆయనను తీవ్రంగా ప్రభావితం చేసింది. కొన్నేళ్ల తర్వాత జరిగిన ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో ఆయన ప్రధాన భూమిక పోషించారు. ఆత్యయిక పరిస్థితి తర్వాత, 1977 ఎన్నికలకు ముందు తాను స్థాపించిన (జన సంఘ్) పార్టీని జనతా పార్టీలో విలీనం చేసేందుకు ఆయన అంగీకరించారు. ఇది ఆయనతో పాటు ఇతరులను సైతం బాధించిన నిర్ణయమని నేను భావిస్తున్నాను. కానీ రాజ్యాంగాన్ని పరిరక్షించడమే ఆయనకు ప్రధానం. భారతీయ సంస్కృతితో అటల్‌జీ ఎంతగా మమేకమయ్యారో కూడా గమనించాల్సిందే. వాజపేయీజీ ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించిన తొలి భారతీయ నేతగా నిలిచారు. భారతీయ వారసత్వం, గుర్తింపు పట్ల ఆయన ఎంత గర్వంగా ఉండేవారో అంతర్జాతీయ వేదికపై చెరగని ముద్ర వేసిన ఈ ఒక్క ఉదాహరణ చాలు. అటల్‌జీ వ్యక్తిత్వం అయస్కాంతం లాంటిది. ఆయన జీవితం సాహిత్యం, అభివ్యక్తి పట్ల ప్రేమతో నిండిపోయింది. ఆయన ఓ గొప్ప రచయిత, కవి. స్ఫూర్తి నింపేందుకు, ఆలోచనలను రేకెత్తించేందుకు, ఓదార్పును అందించేందుకు తన మాటలను ఉపయోగించేవారు. ఆయన అంతర్మథనానికి, దేశం పట్ల ఉన్న ఆకాంక్షలకు ఆయన కవిత్వం అద్దం పడుతుంది. వయసుతో నిమిత్తం లేకుండా ప్రజలందరినీ ఉత్తేజపరుస్తూనే ఉంటుంది. అటల్‌జీ నుంచి నేర్చుకొనే, సంభాషించే అవకాశం దక్కడం నాలాంటి ఎంతో మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఓ గొప్ప వరం. బీజేపీకి ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివి. ఆ రోజుల్లో కాంగ్రెస్ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా నిలిచిన ఒక దీటైన నేత వాజపేయీజీ. పార్టీ తొలినాళ్ల నుంచి ఎటువంటి సవాళ్లు ఎదురైనప్పటికీ ఎల్‌కే అద్వానీ, డా. మురళీ మనోహర్ జోషి లాంటి దిగ్గజాలతో కలిసి వాటిని సమర్థంగా ఎదుర్కొంటూ పార్టీని విజయపథంలో నడిపించారు. సిద్ధాంతం, అధికారం మధ్య ఒకదాన్ని ఎంచుకోవాల్సిన సందర్భాలు ఎదురైతే ఆయన మొదటిదానినే ఎంచుకొనేవారు. కాంగ్రెస్ చూపిస్తున్న ప్రపంచాన్ని చూడటం కాకుండా, మరో దృక్కోణంలో ప్రపంచాన్ని చూడటం సాధ్యమేనని ఆయన దేశాన్ని ఒప్పించగలిగారు. అటల్‌జీ శత జయంతి వేళ ఆయన ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చేందుకు మనల్ని మనం పునరంకితం చేసుకోవాలి. ఆయన అనుసరించిన సుపరిపాలన, ఐక్యత, ప్రగతి అనే నియమాలను ప్రతిబింబించే భారత్‌ను నిర్మించడానికి మనం కృషి చేద్దాం. మన దేశ సామర్థ్యంపై అటల్‌జీకి ఉన్న అచంచలమైన విశ్వాసం ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడి పనిచేసేలా మనల్ని ప్రేరేపిస్తుంది.

**– నరేంద్ర మోదీ**
**భారత ప్రధానమంత్రి**

# చరిత్రపై గెలిచిన అంబేడ్కర్

‘నన్ను రాహుల్ గాంధీ తోసేశారు’ అని బీజేపీ ఎంపీ ముఖేశ్ రాజపుత్ ఆరోపించారు. ‘ముఖేశ్ రాజపుత్ నాపై పడితే నేను క్రింద పడ్డాను. నా తలకు గాయం తగిలింది’ అని మరో బీజేపీ ఎంపీ ప్రతాప్ సారంగి చెప్పారు. ‘నన్ను క్రింద పడేశారు. నేను లేచి కుంటుకుంటూ సభలోకి వెళ్లాను’ అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ‘రాహుల్ నాకు చాలా సమీపంగా వచ్చాడు. దానితో నాకెంతో భయం వేసింది..’ అని మరో మహిళా ఎంపీ అన్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఇంత ఘోరమైన ఆరోపణల మధ్య ముగుస్తాయని ఏనాడు ఎవరూ ఊహించలేదు. ఒకప్పుడు అసెంబ్లీల పనితీరును విమర్శించేవారు. కాని ఇప్పుడు పార్లమెంట్ సమావేశాలు అసెంబ్లీ సమావేశాల కన్నా దారుణంగా తయారయ్యాయి. పార్లమెంట్ ఆవరణలో ఎంపీలు ఒకర్నొకరు తోసేసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో ఉభయ సభల్లో కూడా జరిగే అవకాశాలు లేకపోలేదు. బాబా సాహెబ్ అంబేడ్కర్ సారథ్యంలో రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇలాంటి ఘటనలు దేశంలోని జాతీయ చట్ట సభల్లో సంభవించడం దేశ రాజకీయాలలో విలువలు, ప్రమాణాలు ఎంత దిగజారాయో స్పష్టం చేస్తున్నాయి. పట్టుమని 10%–%12 రోజులు కూడా జరగని ఈ శీతాకాల సమావేశాల్లో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య బాహాబాహీ జరగడం తప్ప సాధించింది ఏమున్నది? కొన్ని ఆర్థిక బిల్లులతో పాటు ప్రధానంగా జమిలి ఎన్నికలపై బిల్లును ప్రవేశపెట్టి సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపడం తప్ప ఈ సమావేశాల గురించి చెప్పుకోవడానికి పెద్దగా ఏమీ లేదు. 2014లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఈ జమిలి ఎన్నికల గురించి ఉధృత ప్రచారం జరుగుతూనే ఉన్నది. తీరా ఈ బిల్లు ప్రవేశపెట్టిన తర్వాత చూస్తే అందులో అత్యంత కీలకమైన స్థానిక ఎన్నికలను పక్కన పెట్టారు. దేశంలో క్రింది స్థాయిలో అధికార వికేంద్రీకరణకు ఎంతో అవసరమైన పంచాయతీ, మునిసిపల్ ఎన్నికలు జరగడం. అయితే గుజరాత్‌తో సహా చాలా రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు జరగడం లేదు సరికదా అధికారాలు, నిధుల పంపిణీ కూడా చట్ట ప్రకారం జరగడం లేదు! అంతేకాదు, లోక్‌సభ, అసెంబ్లీలకు సంబంధించి కూడా ఈ జమిలి ఎన్నికలు వచ్చే లోక్‌సభ ఎన్నికల తర్వాత జరుగుతాయని బిల్లులో పేర్కొన్నారు. అంటే ఇప్పట్లో జమిలి ఎన్నికలు జరిగే అవకాశాలు కనపడడం లేదు. లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిషా, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు గత జూన్‌లో జరిగాయి. జమిలి ఎన్నికలు జరపడం ద్వారా ఖర్చు తగ్గుతుందని నిజంగా ఆలోచించినట్లయితే 2018లోనూ, 2019 చివరిలో జరిగిన అనేక అసెంబ్లీల ఎన్నికలను వీటితో పాటు కలిపి జరిపించే అవకాశం ఉండేది. ఇంతెందుకు? ఇటీవల జమ్మూకశ్మీర్, హరియాణా ఎన్నికలను, మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలను కూడా ఒకేసారి నిర్వహించలేదు. ఉప ఎన్నికలను కూడా వాటితో పాటు కలపలేదు. తమ రాజకీయ సౌలభ్యం కోసం వేరువేరుగా జరిపారన్నది జగమెరిగిన సత్యం. అలాంటప్పుడు జమిలి ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము సిద్ధంగా ఉన్నామని ఎన్నికల కమిషన్ ప్రగల్భాలు పలకడం దేనికి? 1990లో గోస్వామి కమిషన్ నుంచి 2008లో పరిపాలనా సంస్కరణల కమిషన్ వరకు పలు ఎన్నికల సంస్కరణలను సూచించాయి. ఎన్నికల ఖర్చును ప్రభుత్వమే భరించడం నుంచి అయిదేళ్లకు మించి శిక్షపడే అభ్యర్థులను ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులుగా ప్రకటించడం వరకు అనేక సిఫారసులు ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వేల కోట్లు ఖర్చుపెడుతున్నట్లు తెలిసినా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదు. గత ఎన్నికల్లో లక్షా 35వేల కోట్లు ఖర్చయ్యాయని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ తెలిపింది. ఇక ఒకే నాయకుడు రెండు స్థానాల్లో పోటీ చేయడం వల్ల భారీ ఎత్తున డబ్బు వృథా అవుతుందని తెలిసినా ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతతో సహా అనేకమంది రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు అనుమతిస్తున్నారు. ఎమ్మెల్యేలు ఎంపీలుగా మారేందుకు, ఎంపీలు ఎమ్మెల్యేలుగా మారేందుకు అనుమతించడం వల్ల కూడా ఉప ఎన్నికలు జరిగి అత్యధిక మొత్తం వృథా అవుతోంది. ఒక పార్టీలో ఉండి మరో పార్టీ తరఫున పోటీ చేయడం, చివరి నిమిషంలో ఫిరాయింపులు జరగడం, అభ్యర్థులను, ఏజెంట్లను కొనుగోలు చేయడం కూడా ఎవరూ నివారించలేకపోతున్నారు. బ్యాంకులకు వేల కోట్లు ఎగ్గొట్టినవారు, నేరచరితులు, కళంకితులు కూడా పోటీ చేసేందుకు మన ఎన్నికల వ్యవస్థ అనుమతిస్తోంది. వీటన్నింటినీ సంస్కరించి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించడంపై దృష్టి కేంద్రీకరించకుండా జమిలి ఎన్నికల గురించి ఆలోచించడంలో అర్థం ఏమైనా ఉన్నదా? అదానీ గ్రూప్ కొన్ని రాష్ట్రాలకు ముడుపులు ఇచ్చి సోలార్ కాంట్రాక్టులను పొందిందని అమెరికాలో కేసు దాఖలు కావడం శీతాకాల సమావేశాలకు ముందు ప్రతిపక్షాలకు కొత్త ఉత్సాహాన్ని అందించినప్పటికీ ఈ అంశంపై సభలో మాట్లాడేందుకు ప్రభుత్వం ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. ఎంతో ప్రామాణికంగా జరగాల్సిన రాజ్యాంగ చర్చ కూడా చివరగా హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో వివాదాస్పదం కావడం, ప్రతిపక్షాలు ఆయన క్షమాపణ కోరుతూ తీవ్ర నిరసన తెలుపడంతో ఉభయ సభలు రసాభాసగా ముగిసాయి. అయినప్పటికీ బాబా సాహెబ్ అంబేడ్కర్‌ను ఇరుపక్షాలు తలుచుకోవడం, ప్రతిపక్షాలు ‘జై భీమ్’ అని నినాదాలు చేయడం ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగమైనప్పటికీ దేశంలో అంబేడ్కర్ ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతున్నదే కాని తగ్గడం లేదని స్పష్టం అవుతోంది. అస్పృశ్యులుగా సమాజం పరిగణించిన దళితులకు విద్యా, ఉపాధి రంగాల్లో అవకాశాలతో పాటు అందరితో పాటు సమానంగా, గౌరవంగా జీవించే హక్కుకోసం తన జీవితాంతం పోరాడిన అంబేడ్కర్ ప్రాసంగికతను ఎవరూ విస్మరించలేరు. అగ్రవర్ణ సంస్కర్తల దయాదాక్షిణ్యాలపై కాకుండా అణగారిన వర్గాలు తమ స్వంత నాయకుల ఆధ్వర్యంలో తమ హక్కులను స్వయంగా పొందాలని ఆయన ఆశించారు. వారిని హిందువులకు భిన్నంగా ప్రత్యేక మైనారిటీ వర్గంగా పరిగణించాలని వాదించారు. వారికి చట్టసభల్లో అత్యధిక ప్రాతినిధ్యాన్ని సాధించారు. అస్పృశ్యత అనే దుర్మార్గాన్ని ప్రపంచం దృష్టికి తీసుకువచ్చి దళితుల పౌర, సామాజిక, రాజకీయ హక్కుల్ని, స్వేచ్ఛను కాపాడేందుకు అంబేడ్కర్ ఏ విధంగా అడుగడుగునా పోరాడారో ధనుంజయ్ కీర్ రాసిన అంబేడ్కర్ జీవిత చరిత్ర చదివితే అర్థమవుతుంది. ‘రాజ్యాంగ నైతికత అనేదాన్ని మనం పెంపొందించాలే కాని అది సహజంగా జరగదు. మనం దాన్ని ఇంకా నేర్చుకోవాల్సి ఉన్నది. భారతదేశంలో ప్రజాస్వామ్యం అనేది ఒక అప్రజాస్వామిక సమాజంపై అద్దిన పై మెరుగు మాత్రమే..’ అని అంబేడ్కర్ ముసాయిదా రాజ్యాంగంపై రాజ్యాంగ అసెంబ్లీలో మాట్లాడుతూ అన్నారు. ప్రతి వ్యక్తికీ ఓటు హక్కు కన్నా, ప్రతి వ్యక్తికీ ఒకే రకమైన విలువ లభించడమే రాజ్యాంగ నైతికత. సమానత్వం లేని స్వేచ్ఛ కొద్ది మందికే ఉపయోగపడుతుందని చెప్పారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 75 సంవత్సరాల తర్వాత కూడా స్వేచ్ఛ, సమానత్వం, హుందాగా జీవించే పరిస్థితుల్లో భారతీయులు ఉన్నారా? కులమత లింగ వివక్షలకు తావు లేదని, అంటరాని తనం అమలు కాకూడదని, భావ ప్రకటనా స్వేచ్ఛ ఉండాలని, జీవించేందుకు ప్రతి ఒక్కరికీ హక్కు ఉన్నదని చెప్పే 15, 17, 19, 21 అధికరణలు అమలు అవుతున్నాయా? రాజ్యాంగం ప్రకారమే రాజ్యాంగం అమలు అవుతున్నదా? అన్న ప్రశ్నలకు జవాబులు లేవు. అంబేడ్కర్ గురించి చర్చ జరిగినప్పుడల్లా కొందరికి తమ ఎజెండా అమలు కావడం లేదనే ఆగ్రహం కలుగుతుంది. అదే సమయంలో అంబేడ్కర్ వారసులం తామేనని చెప్పుకునేందుకు ప్రయత్నించేవారు, అంబేడ్కర్‌ను అవమానించారని ప్రత్యర్థులను వేలెత్తి చూపేవారు ఎల్లెడలా కనిపిస్తారు. అక్కడే అంబేడ్కర్ విజయం మనకు అర్థమవుతుంది. జైళ్లలో 51 శాతం పైగా దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారని తెలిసినప్పుడు, గర్బా డాన్స్‌లో పాల్గొన్నందుకు తనను కొట్టారని ఒక దళిత మహిళ ఆక్రోశించినప్పుడు, దళితులు ఇంకా అవమానాలకు గురి అవుతున్నారని తెలినప్పుడు అంబేడ్కర్ చారిత్రక ఆవశ్యకత సమసిపోలేదని అర్థమవుతుంది. అయినప్పటికీ భారత రాజకీయాల అంతర్గత స్వభావం మారుతోంది. సంప్రదాయంగా బలంగా ఉన్న కులాల ఆధిపత్యం సమసిపోతూ అణగారిన వర్గాల కేంద్రంగా రాజకీయాలు మారడం క్రమంగా కనపడుతోంది. తమంతట తాము విజయం సాధించలేమని, ఇతర వర్గాలను మెప్పించడం అవసరమని రాజకీయ పార్టీలు గుర్తిస్తున్నాయి. బలహీన కులాలు బలమైన కులాల చుట్టూ చేరడం క్రమంగా మారిపోతూ, బలమైన కులాలను తామే ప్రభావితం చేసేందుకు సమీకృతం కాగల పరిస్థితి ఏర్పడుతోంది. సంప్రదాయిక రాజకీయ నిర్మాణం విచ్ఛిన్నమయ్యే పరిణామం తీవ్రతరమైంది. ఏ ఎన్నికలు జరిగినా, దళితులు, వెనుకబడిన వర్గాలవారు ఎవరికి ఓటు వేస్తారన్న విషయం చర్చ జరుగుతోంది. హరియాణాలో జాట్ రాజకీయాలను వెనుకబడిన, దళిత వర్గాలు విఫలం చేశాయి. మహారాష్ట్రలో మరాఠా రాజకీయాలను వెనుకబడిన వర్గాలు చిత్తు చేశాయి. బిహార్‌లో భూమిహార్, రాజపుత్, బ్రాహ్మణ వర్గాలు తమంతట తామే అధికారం చేజిక్కించుకునే పరిస్థితి ఏనాడో కోల్పోయాయి. ఉత్తర ప్రదేశ్‌లో బీఎస్‌పీని బలహీనం చేయడం ద్వారా బీజేపీ బలపడితే, కేవలం యాదవులు, ముస్లింల ఓట్లతో విజయం సాధించలేమని సమాజ్‌వాది పార్టీ గ్రహించి, యాదవేతరులకు ఎక్కువ సీట్లు ఇచ్చినందుకే గత లోక్‌సభ ఎన్నికల్లో అధిక సీట్లు సాధించగలిగింది. అంబేడ్కర్‌ను అమిత్ షా అవమానించారని నిరసన ప్రదర్శనలు చేయడం వల్ల తమను అణగారిన వర్గాలు అక్కున చేర్చుకుంటాయని కాంగ్రెస్ భావిస్తే అమాయకత్వమే అవుతుంది. అసలు ఈ వర్గాలు తమ నుంచి ఎందుకు చేజారిపోయాయి, బీజేపీ వైపు ఎందుకు మొగ్గు చూపుతున్నాయి వారిలో మళ్లీ విశ్వాసం ఎలా కల్పించగలం అన్న ప్రశ్నలపై ఆత్మవిమర్శ చేసుకున్నప్పుడే ఆ పార్టీ నిలదొక్కుకోగలుగుతుంది.

# బిటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ..



కంటోన్మెంట్, తెలంగాణ సేనా న్యూస్ 24: కంటోన్మెంట్ ఎనిమిదో వార్డ్ లోని రిసాల బజార్, శాంతినగర్ కాలనిలో మంగళవారం బీటీ రోడ్డు నిర్మాణానికి బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ బిటీ రోడ్ నిర్మాణా పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కంటోన్మెంట్ లో జరిగే ప్రతీ అభివృద్ధి వని వెనక బిజెపి నాయకులు,కార్యకర్తల కష్టం ఉందని, వారు నిరంతరం ప్రజల మధ్యలో ఉండి సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బోర్డ్ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులతో కంటోన్మెంట్ లో పనులు జరుగుతున్నాయి తప్పితే రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం లేదన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం నుండి భారీగా నిధులు వచ్చే అవకాశం ఉందని వాటితో నాళాలు, రోడ్లు, డ్రైనేజీలు వంటి వాటిని మెరుగుపరుస్తమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు బీటీ రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రామకృష్ణ ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డు బిజెపి వార్డ్ అధ్యక్షులు %చీూ% కిరణ్ కుమార్, బిజెపి నాయకులు, శ్రీకాంత్, ధనుంజయ్ చారి, స్థానికులు రామచంద్ర రెడ్డి, నటరాజన్, పూర్ణచందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# 40వ మహా అన్నదాన ప్రసాద విస్తరణ



స్థానిక నర్సంపేట పట్టణము యందు ఈరోజు 24 డిసెంబర్ 2024 మంగళవారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ బృందం ఆలయ అర్చకులు ఫ్రాన్స్ పూజ నిర్వహణలో దాతలు శ్రీరాముల అమృత శంకరయ్య దంపతులకు కుమారుడు కార్తీక్ లత దంపతుల కూతురు విష్ణు ప్రియ జన్మదినం వేడుక. డాక్టర్ హిమబిందు డాక్టర్ విశ్వనాథ్ నాయక్ రాజు శ్వేత ప్రదీప్ అమెరికా వాస్తవ్యులు ఎడ్లపల్లి స్రవంతి రమేష్ వడ్డేపల్లి వరంగల్ వాస్తవ్యులు ఎఫ్ఎంసిజి డిస్ట్రిబ్యూటర్స్ నర్సంపేట లు నైవేద్యం శిరస్సుపై ధరించి పదిన్నట్టు జ్యోతులు వెలిగిస్తూ స్వామివారికి నైవేద్యం సమర్పించగా మాలదర స్వాములకు భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య వంగేటి గోవర్ధన్ గుప్తా శ్రీరాముల శంకరయ్య బండారుపల్లి చెంచారావు పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీనివాస్ దొడ్డ వేణు మల్యాల రాజు భరత్ కార్తీక్ ఆలయ కమిటీ అర్చకులు గురుస్వాములు ఆలయగుమస్త దేశ రాము, శ్రీధర్ మరి రాజులతో పాటు దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పలు గ్రామాల భక్తులు పాల్గొనడం జరిగింది

# క్రిస్మస్ వేడుకల సందర్భంగా నూతన చీరల పంపిణీ



స్థానిక నర్సంపేట పట్టణము యందు 14వ వార్డు రామాలయం వీధి ప్రాంగణం యందు క్రిస్మస్ వేడుకల సందర్భంగా కీర్తిశేషులు బిర్రు దేవేందర్ జ్ఞాపకార్థం బిర్రు భాగ్య కుటుంబ సభ్యులు నూతన వస్త్ర చీరల పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సిఎస్ఐ చర్చి పాస్టర్ పాల్ 14 వార్డు కౌన్సిలర్ విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా కౌన్సిలర్ మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల సందర్భంగా బిర్రు భాగ్య 15 మంది బీద మహిళలకు చీరల పంపిణీ చేయడం చాలా ఆనందకరం గా భావిస్తూ ప్రతి క్రిస్టియన్ సోదర సోదరీమణులు రేపటి క్రిస్మస్ వేడుకలు కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఏసు ప్రభువును వేడుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు భారతి మహిళా మండలి అధ్యక్షురాలు పేరుకు కరుణ,అంగన్వాడి కేంద్రం రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, పాకాల మహిళా బ్యాంకు అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి, కస్తూరిబాయ్ మహిళా మండలి అధ్యక్షురాలు గుర్రపు అరుణ అంచురి అరుణ గుప్తా బిర్రు సుధా విజయ్ సునీల్ రాజేశ్వరి పర్ణిక అను చైత్రమేఘ లు పాల్గొన్నారు

# రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



యాదాద్రి భువనగిరి జిల్లా, కాచరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో డాక్టర్ వంగపల్లి ఆంజనేయస్వామి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశ్రమంలో మంగళవారం మహబూబ్ నగర్ ప్రముఖ వ్యాపరవేత్త ఆగీరు.రాఘవేంద్ర మానస అమ్మవారికి చీరే సారే భీమ్ శంకర్ జోష్ణ ఎవరెస్టు ఏజెన్సీ బ్రహ్మశ్రీ వెంకటేష్ కులకర్ణి బాసర వాస్తవ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజ ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమైక్య ఉప్పల రాజ్యలక్ష్మి శ్రీధర్ గుప్తా ఈరోజు అమ్మవారికి అర్చన అభిషేకం ముత్తైదులకు పసుపు బట్టు శ్రీ గాయత్రి ప్లాస్టిక్ భూమా కల్పన భూమా వెంకట సత్య కృష్ణులు ప్రత్యేక అతిథి నాగదేవత సేవ సమితి అధ్యక్షులు గుప్తా సత్యలక్ష్మి కుకట్పల్లి హైదరాబాద్ వ వాస్తవ్యులు ఎయిర్ కండిషన్ వ్యాపారం మహేశ్వరరావు గౌడ్ పద్మావతి ఏలూరు వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేతలు సిద్ధిపేట ప్రముఖ వ్యాపారవేత సకిలమ్స్ రమేష్ గుప్తా అపర్ణ నరేంద్ర సంధ్యారాణి వెంకటేష్ వారసిగూడ వాస్తవ్యులు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం ఈరోజు అన్నదాత మొరం శెట్టి శ్రీనివాసులు నాగరాణి సిద్దిపేట వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వ్యవసాయ నూతన వ్యవసాయ మార్కెట్ బిల్లును రద్దు చేయాలి

**– ఎస్ కె ఎం డిమాండ్**



మహబూబాద్ టౌన్, తెలంగాణ సేన డిసెంబర్ 24 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జాతీయ కార్యవర్గ పిలుపులో భాగంగా ఎస్కేయం జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్ అధ్యక్షతన నూతన వ్యవసాయ మార్కెట్ జీవో బిల్లు ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలుగా ఏఐ పీకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిపాయం చిన్న చంద్రన్న, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ,తెలంగాణ కౌలు రైతుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి మేక వీరన్న, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎస్ కే బాబన్న లు మాట్లాడుతూ... బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశంలో భారత వ్యవసాయ మార్కెట్ విధానంలో నూతన బిల్లును తీసుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు రాసిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా ఢిల్లీ సరిహద్దులో దల్లేవాల్ జగత్ సింగ్ గత 27 రోజుల నుంచి ఆమన నిరాహార దీక్ష చేస్తున్నారు హామీలను వెంటనే అమలు చేయాలి అని వారు డిమాండ్ చేశారు. వ్యాపారస్తులకు అనుకూలంగా రైతాంగానికి వ్యతిరేకంగా పరిణమించే విధంగా ఈ బిల్లు ఉన్నది దీనివల్ల దేశ రైతాంగం భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులకు గురవుతారు. మార్కెట్లో దళారుల దోపిడి వ్యాపారుల దోపిడీ ఇంకా తీవ్రంగా పెరిగే ప్రమాదం ఉన్నందున వారు ఆంధ్రలో వ్యక్తం చేశారు కావున వెంటనే ఈ బిల్లును పార్లమెంటు సమావేశాలలో,ఉపసంహరించుకొని రైతాంగాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న,జిల్లా,ప్రధాన,కార్యదర్శి జి సక్రు ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండపల్లి వెంకటేశ్వర్లు, ముంజంపల్లి వీరన్న, కన్మంత రెడ్డి భాస్కర్ రెడ్డి, పైండ్ల యాకయ్య ,పల్లా ప్రభాకర్ రెడ్డి, శివారపు శ్రీధర్ , చారి హరీష్ తదితరులు పాల్గొన్నారు.విప్లవ అభినందనలతో గుజ్జు దేవేందర్ ఎస్ కె ఎం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్

# గౌడ జన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రేఖ గౌడ్ కు సన్మానం



గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్రస్థాయి సమావేశం చేగుంట మండలం కర్నాల్ పల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని రేఖ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు మహిళలకు బాధ్యతలు అప్పగిస్తూ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ నియామక పత్రాలు అందజేసిన అనంతరం రేఖాగౌడ్ మాట్లాడుతూ గౌడ సమాజం అభివృద్ధి కోసం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ కృషి చేస్తుందని అన్నారు, అనంతరం రేఖ గౌడ్ కు శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేసిన గౌడ సంఘం నాయకులు, మహిళలు, ఈ కార్యక్రమంలో జాతీయ జనరల్ సెక్రెటరీ సిద్ధిరాములు గౌడ్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ముత్యం నర్సింలు గౌడ్, బాలరాజ్ గౌడ్, పచ్చిమట్ల స్వామి గౌడ్, భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



సిద్దిపేట జిల్లా గజ్వేల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రవి గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ మంగళవారం హైదరాబాదులో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు? ఈ సందర్భంగా రావిగౌడ్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అని గజ్వేల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పోస్టులు దక్కుతాయని తెలపడం జరిగిందని అన్నారు

# సంపూర్ణ సురక్ష కేంద్రం, ఆధ్వర్యంలో ఇంటిగ్రాటెడ్ హెల్త్ క్యాంపు

**– ముఖ్యఅతిథిగా మేనేజర్ రమేష్**



మంగళవారం రోజున మహబూబాబాద్ జిల్లా బస్ స్టాండ్ నందు జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్రం, ఆధ్వర్యంలో ఇంటిగ్రాటెడ్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ బి రమేష్ తెలియజేశారు ఈ క్యాంపులో రక్త పరీక్షలు హెచ్ఐవి/ఎయిడ్స్, సిఫిలిస్,హెపటైటిస్ బి సి, షుగర్, బీపీ మరియు సాధారణ పరీక్షలు హెల్త్ క్యాంప్లో నిర్వహించడం జరిగింది ప్రయాణికులు అందరు,సద్వినియోగపర్చుకున్నారు ప్రయాణికుల వద్దకు వచ్చి పరీక్షలు నిరహించటం మూలంగా,వారి,యొక్కఅనారోగ్య స్థితి తెలుస్తుందని చెప్పారు మీకు మానసిక ఆరోగ్య పరమైన కౌన్సిలింగ్ మరియు సుఖ లైంగిక వ్యాధుల పట్ల అవగాహనా మరియు ట్రీట్మెంట్ సమస్యల కోసం సంపూర్ణ సురక్ష కేంద్రం ను సంప్రదించాలని కోరారు సంపూర్ణ సురక్ష కేంద్రం యొక్క కరపత్రాలను వారు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సంపూర్ణ సురక్ష కేంద్ర ఔట్రీచ్ వర్కర్లు మానస, గౌతమి వివిధ గ్రామల ప్రయాణికులు, కాలేజీ యువకులు అందరూ పాల్గొన్నారు

# ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి



రంగారెడ్డి, తెలంగాణ సేన న్యూస్ : తెలంగాణ అంబేద్కర్ సంఘం రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మరియు రాష్ట్ర కమిటీ సభ్యుడు పోతరాజు లాలయ్య ఆదివారంన రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి మండలం ఎంఏ నగర్ లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు దాసరి మమత అంబేద్కర్ సంఘం సభ్యుడు డి.నాగేశ్వర్ తెలంగాణ స్ఫూర్తి భవన నిర్మాణ సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షులు డి. మల్లేష్ తెలంగాణ అంబేద్కర్ సంఘం మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ యాదగిరి పాల్గొన్నారు. లాలయ్యలాగా ఎస్సి,ఎస్టి,బి సి,మైనార్టీ ప్రజలు ముందుకు వచ్చి వ్యాపార పరంగా ఆర్థికంగా ఎదగాలని అందరూ కోరుకున్నారు.

# ఉదయం పూట ఉల్లిదోసె.. నగరవాసుల ఫేవరెట్ బ్రేక్‌ఫాస్ట్

హైదరాబాద్ సిటీ: బ్రేక్‌ఫాస్ట్‌గా నగరవాసులు ఉల్లిదోసెనే ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అంతేకాదు.. దేశంలో ఉదయం పూట అత్యధికంగా దోసెను ఆర్డర్ చేసేది హైదరాబాదీలేనని ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ వేదిక స్విగ్గీ పేర్కొంది. 'హౌ హైదరాబాద్ స్విగ్గీడ్' అంటూ ఓ నివేదికను విడుదల చేసింది. 2024లో ఏకంగా 15.7 మిలియన్ (దాదాపు 1.57 కోట్లు) బిర్యానీలను నగర యువత ఆర్డర్ చేశారట. కేవలం చికెన్ బిర్యానీ మాత్రమే కాదు పన్నీర్ బిర్యానీ, రొయ్యల బిర్యానీ, ఎగ్ బిర్యానీ, పుట్టగొడుగులు, గుడ్డు.. అన్ని రకాల బిర్యానీలూ ఇందులో ఉన్నాయి. ప్రతి నిమిషానికీ 34 బిర్యానీలను ఆర్డర్ చేస్తున్నారు. దేశంలో ఇంతగా బిర్యానీలను ఆర్డర్ చేసే నగరం మరేదీ లేదని ఆ సంస్థ అధ్యయనంలో తేలింది. టీ20 సమయంలో హైదరాబాద్‌లో అత్యధికంగా 869 వేలు చికెన్ బిర్యానీలను ఆర్డర్ చేశారు. హైదరాబాద్ లో బిర్యానీలు మాత్రమే కాదు, పిజ్జాలను కూడా ఎక్కువగానే ఆర్డర్ చేస్తున్నారు. హైదరాబాదీ అభిమాన స్వీటుగా డబుల్ కా మీటా అనే అంటారు చాలామంది. ఇప్పటికీ అంతే, ఏకంగా 2.1 లక్షల ఆర్డర్‌లు ఈ స్వీటుకు వస్తే, మదర్స్ డే రోజున మాత్రం నిమిషానికి 5 కేక్‌లను ఆర్డర్ చేశారట నగరవాసులు.

# సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన బోథ్ నియోజకవర్గ ఇంచార్జీ ఆడే గజేందర్



ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ సేన: నేరడిగొండ మండలంలోని తన క్యాంప్ కార్యాలయంలో బజారత్నూర్ మండలంలోని దేగామ గ్రామానికి చెందిన ప్రకాష్ కు 55000/- సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సిఎం సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక చేయూతనీ అందించడం జరగుతుంది తెలిపారు. అదేవిధంగా బాధితులు ఎవరైనా ఉంటే క్యాంప్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బజార్హత్నూర్ మండల అధ్యక్షుడు సామాన్ పెల్లి శేఖర్ బోథ్ మాజీ ఎంపీటీసీలు కుర్మే మహేందర్, ఉమేష్ బోత్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోతారెడ్డి నేరడిగొండ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హిర సింగ్, అజిమ్ నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేలు



శాలిగౌరారం: శాలిగౌరారం మండల కేంద్రంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మందుల సామేలు మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 106 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మందుల సామేలు అందజేశారు. మండల తహసిల్దార్ యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సబ్సిడీతో గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన నూతన కాంగ్రెస్ మండల కార్యాలయాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సమిష్టిగా ముందుకు వెళుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు నాకు కృషి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు.వేరు వేరుగా నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్, ఆర్ ఐ అజారుద్దీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నేబోయిన సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూని వెంకటయ్య, జైపాల్ రెడ్డి,నరిగే నరసింహ, బండారు మల్లయ్య, బోడ అరుణ్ కుమార్, చింత ధనంజయ,వేముల గోపినాథ్, వడ్లకొండ పరమేష్, బొల్లికొండ గణేష్, సురేందర్ రెడ్డి,తోటకూరి పరశురాం, దేవరకొండ జయరాజు, నూక కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాల సమస్యపై వినతి



హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి ( బి జి హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో బిఆర్కె భవన్లో ఎస్సి వర్గీకరణకై ఏకసభ్య కమిషన్ జస్టిస్, షమీ మ్ అత్తర్ ని కలిసి తెలంగాణ వ్యాప్తంగా బేడ బుడగ జంగాల సమస్యపై ఎస్సీ 59 కులాల లోని సంచార కులాలన్నింటిని కలిపి ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేశాము 1950 నుంచి ఇప్పటివరకు రిజర్వేషన్ ఫలాలు అందలేక ఆర్థికంగా సామాజికంగా అసమానతలు లోనై వెనుకబాటుతనాన్ని గురైన బేడ బుడగ జంగాలను ఎస్సీ వర్గీకరణలో సముచిత స్థానం కల్పించాలని కోరడం జరిగింది జస్టిస్ షమీ అత్తర్ గారిని కలిసిన వారిలో బీజేపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్యం జాతీయ అధ్యక్షులు కోడుగంటి నరసింహ రాష్ట్ర ఇంచార్జ్ కడమంచి సహదేవుడు తూర్పాటి శ్రీనివాసులు తూర్పాటి చిన్నకోటయ్య గగనం రాజు బయల్పాటి బన్నీ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు.

# కాల్పుల ఘటన నిందితులపై హత్యా కేసు నమోదు చేయాలి

**– పౌర హక్కుల సంఘం ఉమ్మడి కడప జిల్లా నేతల డిమాండ్**





రాయచోటి టౌన్, తెలంగాణ సేన న్యూస్ రాయచోటి మండల పరిధిలోని కాటిమాయకుంట-మాధవరం గ్రామాల మధ్య ఆదివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల సంఘటన నిందితులపై హత్య కేసు నమోదు చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఉమ్మడి కడప జిల్లా కార్యదర్శి రాయచోటి రవిశంకర్,బహుజన సమాజ్ పార్టీ నాయకులు నాగార్జున,దళిత నాయకులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు.గుర్తు తెలయని వ్యక్తులు జరిపిన కాల్పుల సంఘటనలో హనుమంతు(45) మృతి చెందగా చల్లా రమణ గాయపడిన సంఘటనపై మంగళవారం పౌరహక్కుల సంఘం నేతలు సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన రమణ భార్యను,వారి బంధువులను,రిమ్స్ లో చికిత్స పొందుతున్న రమణ ను అడిగి వివరాలు సేకరించారు.వారు తెలిపిన వివరాల ప్రకారం వీరు సంబేపల్లె మండల కేంద్రంలోని నామాల గుట్టకు చెందిన వారనీ,గత పది రోజుల క్రితం వీరు కాటిమాయకుంటకు వచ్చి మేకలు మెపుకుంటూ ఉన్నారన్నారు.వీరు నిరుపేదలనీ,ఆదివారం తెల్లవారు జామున వారు యదావిధిగా పక్క పల్లెలకు అడుక్కోవడానికి వెళు తుండగా పక్కనున్న గుట్టలో నుండి ఒక్కసారిగా కాల్పులు జరగడంతో మొదటగా హనుమంతు కింద పడ్డాడని,అతడిని లేపడానికి వచ్చిన రమణకు కూడా గాయం కావడంతో ఒక్కసారిగా బయానికి గురయ్యారన్నారు.ఈ సంఘటనలో హనుమంతు చనిపోయారని,రమణ చికిత్స తీసుకుంటున్నారన్నారు.వీరిపై కాల్పులు జరిపిన వారు ఎంతటి వారైనా పోలీసులు నిస్పక్ష పాతంగా దర్యాప్తు చేసి నిందితులను గుర్తించి వారి పై హత్యానేరం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.వీరికి ఎటువంటి ప్రభుత్వ పథకాలు కానీ,ఉండడానికి ఇల్లు కూడా లేవని తెలిపారు.కాల్పుల ఘటనలో మృతి చెందిన హనుమంతు కుటుంబానికి రూ.25 లక్షలు,తీవ్రంగా గాయపడిన రమణ కుటుంబానికి రూ.15 లక్షలు ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని కోరుచున్నామన్నారు.అలాగే పిల్లలకు విద్య,వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.అక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్న వారిని గుర్తించి ఆయుధాలు రికవరీ చేసుకొని వారిపై కేసులు నమోదు చేసి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు.



తెలంగాణ సేన



# అల్లు అర్జున్‌పై ప్రశ్నల వర్షం

-మొదటిపేజీ తరువాయి

అల్లు అర్జున్ ను మరోసారి పోలీసులు విచారణకు పిలిపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 4 న సంధ్య థియేటర్ దగ్గర జరిగిన ఘటనకు సంబంధించిన వీడియోలు చూపిస్తూ పోలీసులు ప్రశ్నలు అడగ్గా, అల్లు అర్జున్ సైలెంట్ గా కూర్చున్నట్టుగా తెలుస్తోంది. ఈ రోజు ఉదయాన్నే మొదలైన విచారణ ఇంకా కొనసాగుతోంది. అల్లు అర్జున్ ను ఇప్పటికే పోలీసులు 18 ప్రశ్నలు అడిగినట్టుగా తెలుస్తోంది. అందులో భాగంగా అల్లు అర్జున్ చెప్పే ప్రతి ఆన్సర్ ను వీడియో ద్వారా రికార్డ్ చేస్తున్నారని సమాచారం. కేవలం వీడియో రికార్డు మాత్రమే కాదు, అల్లు అర్జున్ స్టేట్మెంట్ ను మరోవైపు టైపింగ్ కూడా చేస్తున్నారని తెలుస్తోంది.అయితే విచారణలో భాగంగా సంధ్య థియేటర్ లోపలికి అల్లు అర్జున్ వస్తున్న వీడియో, ఆ తర్వాత థియేటర్ లోపల ఆయన కూర్చున్న వీడియో, బయటకు వెళ్తున్న వీడియోలను అల్లు అర్జున్ కు పోలీసులు చూపించారని సమాచారం. ఆ వీడియోలను చూపించి ప్రశ్నలు అడగడంతో అల్లు అర్జున్ మౌనం వహించినట్టుగా తెలుస్తోంది. అయితే రేవతి మృతిపై పోలీసుల వద్ద అల్లు అర్జున్ విచారం వ్యక్తం చేస్తూ, ఇలా జరుగుతుందని ఊహించలేదు తప్పు జరిగింది అని సమాధానం చెప్పారని అంటున్నారు.అంతేకాకుండా తన పిఆర్ టీం తగిన జాగ్రత్తలు తీసుకొని ఉంటే, ఇలాంటి ఘటన జరిగేది కాదని, 50 మందికి పైగా బౌన్సర్లను పెట్టడం తప్పేనని అల్లు అర్జున్ విచారణలో ఒప్పుకున్నట్టుగా సమాచారం. దీంతో పోలీసులు సీన్ రీ కన్స్ట్రక్షన్ వద్దని డిసైడ్ అయ్యారని తెలుస్తోంది. ప్రస్తుతానికి విచారణ ఇంకా కొనసాగుతుండగా, ఈరోజు మధ్యాహ్నం 2:30 గంటల వరకు కొనసాగే అవకాశం ఉందని సమాచారం.ఇక ఇప్పుడు సర్వత్రా అల్లు అర్జున్ గురించే చర్చ నడుస్తోంది. లోకల్ మీడియా నుంచి నేషనల్ మీడియా దాకా ఎక్కడ చూసినా ఇదే టాక్. చాలామంది సెలబ్రిటీలు అల్లు అర్జున్ అరెస్ట్ కరెక్ట్ కాదు అంటుంటే, కొంతమంది రాజకీయ నాయకులు టీఎస్ ప్రభుత్వం కావాలనే బన్నీని టార్గెట్ చేస్తోందని అంటున్నారు.



మొత్తానికి ఇప్పుడు సినిమా వర్సెస్ ప్రభుత్వం అన్నట్టుగా ఉంది పరిస్థితి. ఈ విచారణ తర్వాత పోలీసులు ఏం చేయబోతున్నారు? ఈ కేసు విషయంలో అల్లు అర్జున్ ఎలా తప్పించుకోబోతున్నారు? అన్నది ఆసక్తకరంగా మారింది.

### ఏ-12 నుంచి ఏ-17 మధ్య అల్లు అర్జున్ సెక్యూరిటీ టీమ్

హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు పుష్ప-2ను నిర్మించిన మైత్రీ మూవీస్‌ను ఏ-18గా చేర్చారు. ఈ కేసులో అల్లు అర్జున్ ఏ-11గా ఉన్నారు. ఏ-1 నుంచి ఏ-8 వరకు సంధ్య థియేటర్ యాజమాన్యం, మేనేజర్, ఏ-9, ఏ-10గా థియేటర్ సెక్యూరిటీ, ఫ్లోర్ ఇంఛార్జ్‌లను నిందితులుగా చేర్చారు. ఏ-12 నుంచి ఏ-17 వరకు అల్లు అర్జున్ బౌన్సర్లను, ఫ్యాన్స్ అసోసియేషన్ నేతను చేర్చారు.

### తొక్కిసలాట కేసులో నిందితులు వీరే...

ఏ-1గా అగమాటి పెదరామిరెడ్డి (థియేటర్ ఓనర్), ఏ-2గా అగమాటి చిన్నరామిరెడ్డి (థియేటర్ ఓనర్), ఏ3గా ఎం.సందీప్(పార్ట్‌నర్), ఏ-4గా సుమిత్ (పార్ట్‌నర్), ఏ-5గా అగమాటి వినయ్ (పార్ట్‌నర్), ఏ-6గా అశుతోష్ రెడ్డి (పార్ట్‌నర్), ఏ-7గా రేణుకాదేవి (పార్ట్‌నర్), ఏ-8గా అరుణారెడ్డి (పార్ట్‌నర్), ఏ-9గా నాగరాజు (మేనేజర్), ఏ-10గా విజయ్‌చందర్ (లోయర్ బాల్కానీ ఇన్‌చార్జ్) ఉన్నారు. ఏ-11గా అల్లు అర్జున్, ఏ-12గా సంతోష్ (అల్లు అర్జున్ పీఏ), ఏ-13గా శరత్ బన్నీ (అల్లు అర్జున్ మేనేజర్), ఏ-14గా రమేశ్ (సెక్యూరిటీ టీమ్), ఏ-15గా రాజు (సెక్యూరిటీ టీమ్), ఏ-16గా వినయ్ కుమార్(ఫ్యాన్స్ అసోసియేషన్), ఏ-17గా ఫర్వేజ్(బాడీగార్డ్), ఏ-18గా మైత్రీ మూవీస్ నిర్మాతలను రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

# ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

-మొదటిపేజీ తరువాయి

వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్ సైట్, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ధి దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. ఇవాళ(మంగళవారం) ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ సచివాలయంలో అధికారులతో కీలక భేటీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు



వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామన్నారు. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95 శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అన్నారు. త్వరలో విధివిధానాలు ప్రకటిస్తామన్నారు. 80 లక్షల మంది ఇందిరమ్మఇళ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ యాప్‌ను ఏర్పాటు చేసి లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా వినియోగిస్తామని అన్నారు. ఇందిరమ్మఇళ్ల కోసం ప్రత్యేక డిజైన్ అంటూ ప్రభుత్వం ఏం నిర్ణయించలేదని చెప్పారు. ఎవరికి ఇష్టం వచ్చినట్టుగా వారు నిర్మించుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం ఒక్క అడుగు వెనక్కి వేయదని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఉండొద్దని చెప్పారు. రాబోయే రెండు రోజుల్లో ఒక వెబ్ సైట్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

టోల్ ఫ్రీ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఏమైనా అనుమానాలు ఉంటే వెబ్ సైట్‌లో నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు స్టీల్, సిమెంట్, ఇసుకపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని అన్నారు. ఇళ్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి కేసీఆర్ ప్రభుత్వానికి లేదని అన్నారు. పేదవాడు అయితే పింక్ షర్ట్ వేసుకున్నా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పారదర్శకంగా ఉండేందుకు విజిలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## సర్వే ఆధారంగా పథకాలు

-మొదటిపేజీ తరువాయి


సంఖ్య, వారి ఆర్థిక స్థితి, ఇతరుల సంఖ్యను కూడా ఈ డేటా ప్రభుత్వం తెలుసుకోవడానికి అనుమతిస్తుంది. అదేవిధంగా, దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న వారి సమగ్ర మదింపును సిద్ధం చేయడానికి కూడా ఈ డేటా అధికారులకు సహాయపడుతుంది. ఈ డేటా పేదలు ప్రభుత్వ ప్రయోజనాలను పొందడానికి సహాయపడుతుంది. విద్యార్థులు, మహిళలు, వృద్ధుల కోసం రూపొందించిన సంక్షేమ కార్యక్రమాలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది.

## టాలీవుడ్ ఏపీకి వెళ్లొద్దు.. వైరల్ అవుతున్న మంత్రి రిక్వెస్ట్

**హైదరాబాద్ :** తెలంగాణలో పుష్ప2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన ఘటన రాజకీయం రంగు పులుముకుంటోంది. ఈ ఘటనలో రేవంతి అనే మహిళ మరణించింది. ఆమె కుమారుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై తెలంగాణ సీఎం అసెంబ్లీలో ప్రకటన చేయడం.. తర్వాత అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టడంతో వివాదం మొదలైంది.తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి విడుదలైన పుష్ప 2 సినిమా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. రికార్డులు కొల్లగొడుతోంది. అయితే ఘన విజయాన్ని తెలుగు ఇండస్ట్రీ ఎంజాయ్ చేయలేకపోతోంది. ముఖ్యంగా సినిమా హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ సంబరాలకు దూరంగా ఉంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం బెనిఫిట్‌షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనే కారణం. బెనిఫిట్ సో చూసేందుకు డిసెంబర్ 4న అర్ధరాత్రి అర్లు అర్జున్ థియేటర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతిచెందింది. ఆమె కొడుకు రోహిత్ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ

# రెవ్వెన్యూ శాఖలోకి మళ్లీ జేఆర్వోలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ అధికారులను మళ్లీ నియామించేందుకు సర్కార్ అడుగులు వేస్తుంది. గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆ దిశగా చర్యలకు ఉపక్రమించింది. ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉండేలా 'జూనియర్ రెవెన్యూ అధికారి (జేఆర్ఓ)' పేరిట పోస్టులను భర్తీ చేయనుంది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 10,911 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించనుంది. ఈ పోస్టుల భర్తీకి గతంలో వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేసి, ఇతర శాఖల్లోకి మార్చిన వారి నుంచి ఆప్షన్లు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) నవీన్ మిత్తల్ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వీఆర్వో వ్యవస్థ రద్దుకు ముందు ఆ పోస్టుల్లో పనిచేసినవారు, వీఆర్ఏలుగా పనిచేస్తూ వివిధ శాఖల్లోకి పంపిన వారికి ఈ నియామకాల్లో ప్రాధాన్యత ఉంటుంది. డిగ్రీ అర్హత కలిగిన మాజీ వీఆర్వో, వీఆర్ఏలను నేరుగా ఈ పోస్టుల కోసం రెవెన్యూ శాఖలోకి తీసుకోనున్నారు. ఈ ప్రకారంగా చూస్తే రాష్ట్రంలో 3,600 మంది మాజీ వీఆర్వోలు, 2,000 మంది వరకు మాజీ వీఆర్ఏలకు అర్హత ఉన్నట్టు తేలింది. మిగతా సుమారు 5,300 పోస్టులను ఏ విధంగా భర్తీ చేయాలన్న దానిపై రాష్ట్ర ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. ఇంటర్



పూర్తిచేసిన వారు, ముఖ్యంగా ఇంటర్మీడియట్‌లో గణిత శాస్త్రం చదివిన వారిని కూడా నేరుగా తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాదు వీరిలో కొందరిని సర్వేయర్లుగా నియమించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇంటర్ పూర్తి చేసిన మాజీ వీఆర్వోలు, వీఆర్ఏలను సర్వేయర్లుగా నియమించే అవకాశం ఉంది. ఇలా నేరుగా భర్తీ చేసే జూనియర్ రెవెన్యూ అధికారి, సర్వేయర్ పోస్టుల్లో మిగిలిన వాటిని రాతపరీక్ష నిర్వహించి భర్తీ చేయాలని ప్రభుత్వం యోచిస్తుంది. అయితే ఈ పోస్టుల్లో చేరేందుకు మాజీ వీఆర్వోలు, వీఆర్ఏలు సుముఖత వ్యక్తం చేస్తేనే వారినే జూనియర్ రెవెన్యూ అధికారులుగా నియమించనున్నారు. 2022కు ముందు రాష్ట్రంలో 5వేల మందికిపైగా 'గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వో)'లు ఉన్నారు. అయితే రెవెన్యూ శాఖలో అవినీతిని నియంత్రించడానికి గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసింది. ఆ పోస్టుల్లో ఉన్నవారిని వివిధ ప్రభుత్వ శాఖల్లోకి పంపింది. దాదాపు 70 మంది కోర్టును ఆశ్రయించగా వారంతా రెవెన్యూ శాఖలోనే కొనసాగుతున్నారు. మిగతా వారంతా వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లు, రికార్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. ఇలా వివిధ శాఖల్లోకి వెళ్లిన వీఆర్ఏలలో కూడా సుముఖత వ్యక్తం చేసినవారిని మాత్రమే మళ్లీ రెవెన్యూ శాఖలోకి తీసుకోనున్నారు.

## దేశ ప్రజల గుండెల్లో గాయమైంది

-మొదటిపేజీ తరువాయి

తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు.

### అంబేద్కర్‌పై ద్వేషం బయటపడింది: కొప్పుల రాజు

ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొన్నారు.


### అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలి: భట్టి

మరోవైపు ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమీషాపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాల రాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హోం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

## కేసీఆర్, హరీశ్‌రావుకు ఊరట

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు హైకోర్టులో ఊరట లభించింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్‌లు కుంగిన ఘటనలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు సస్పెండ్ చేసింది. తదుపరి విచారణను జనవరి 7వ తేదీకి వాయిదా వేస్తూ కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆర్డర్స్ సరిగా లేవని న్యాయమూర్తి జిల్లా కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తికి నోటీసులు జారీ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగడంపై క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి కోర్టు కేసీఆర్, హరీశ్ రావుతో పాటు మరో ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. నోటీసులపై కేసీఆర్, హరీశ్ రావులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారించిన కోర్టు, భూపాలపల్లి జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సస్పెండ్ చేసింది. జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలు సరిగ్గా లేవని హైకోర్టు పేర్కొంది. తదుపరి విచరాణను జనవరి 7కు వాయిదా వేసింది.

### సవాల్ చేస్తూ పిటిషన్



కాళేశ్వరం ప్రాజెక్టు భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వమే కారణమని, ప్రజాధనం భారీగా దుర్వినియోగం అయినందువల్ల దీనిపై సమగ్రమైన విచారణ చేపట్టాలని సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి 2023 నవంబరు 7న భూపాలపల్లి ప్రధాన మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ తమ పరిధిలోకి రాదంటూ జనవరిలో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు పిటిషన్ కొట్టివేయగా, దాన్ని సవాల్ చేస్తూ పిటిషనర్ అప్పుడే భూపాలపల్లి జిల్లా కోర్టును ఆశ్రయించారు. దీంతో జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావులకు నోటీసులు జారీ చేసింది. ఆదేశాలు సస్పెండ్ : భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టుకు విచారణ అర్హతలేదని హైకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ జిల్లా కోర్టు ఆదేశాలను సస్పెండ్ చేశారు. తదుపరి విచారణను జనవరి 7కు వాయిదా వేసింది.

## అల్లు అర్జున్‌పై వేధింపులకు కారణం అదే.. డీకే అరుణ సంచలన కామెంట్స్

**హైదరాబాద్ :** ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ ఆయన కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేధించడం వెనుక అసలు మతలబు వేరే ఉందని.. అది త్వరలో తేలుతుందంటూ బీజేపీ ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఏబీఎన్ – ఆంధ్రజ్యోతితో ఎంపీ మాట్లాడుతూ.. ఇలాంటి కక్ష సాధింపు దోరణిని తాను ఎప్పుడు చూడలేదన్నారు. అసెంబ్లీలో అసలు సమస్యలు లేవన్నట్లు ఎంఐఎం వాళ్ళతో అడిగించుకుని మరీ సీఎం సభలో మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఢిల్లీకి సూట్ కేసులు పంపించే అంశంలో ఎక్కడో చెడిందని.. అందుకే అల్లు అర్జున్‌ను టార్గెట్ చేసినట్లు ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దానికి కచ్చితమైన కారణం ఉంటుందన్నారు. మంత్రి సీతక్క తెలుసుకోవాల్సిన అంశం ఏంటంటే పోలీసులను హీరోలుగా చూపిస్తూ చాలా సినిమాలు వచ్చాయన్నారు. ఏడాదిలో ఇచ్చిన హామీలపై జనం ఎక్కడ అడుగుతారో అని రేవంత్ రెడ్డి కొత్త డ్రామాకు తెరలేపి డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే అల్లు అర్జున్ ఇంటి మీద దాడిని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయన ఇంటి మీద దాడి చేసిన వాళ్ళల్లో రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం వాళ్ళే ఉన్నారని తెలిపారు. అంటే దీని వెనక ఇంకా ఏదో బలమైన కారణం ఉందని సందేహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి కానీ ఇలా చిల్లర పాలిటిక్స్ చేయద్దు అంటూ ఎంపీ డీకే అరుణ హితవు పలికారు.

### పోలీసుల ఎదుట అల్లు అర్జున్

మరోవైపు సంధ్యా థియేటర్ వద్ద తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన ఘటనపై అల్లు అర్జున్.. పోలీసుల విచారణను ఎదుర్కొంటున్నారు. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. దీంతో ఈరోజు ఉదయం చిక్కపల్లి పోలీస్‌స్టేషన్‌కు అల్లు అర్జున్ వెళ్లారు. ఈ ఘటనకు సంబంధించి అల్లు అర్జున్‌ను పోలీసులు పలు ప్రశ్నలు సంధిస్తున్నట్లు తెలుస్తోంది. గంటకు పైగా విచారణ సాగుతోంది. అల్లు అర్జున్ ఇస్తున్న స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డు చేస్తున్నారు. కేసు విచారణను ప్రభావితం చేయవద్దని అల్లు అర్జున్‌కు హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే సంధ్యా థియేటర్ ఘటనపై సీఎం రేవంత్ అసెంబ్లీలో మాట్లాడిన మరుసటి రోజే అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టారు.

## నిరంకుశ ప్రభుత్వంపై రైతన్న ఆగ్రహం

న్యూఢిల్లీ: నిరంకుశ, కార్పొరేట్ అనుకూల ఎన్‌డిఎ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ పాలసీ ఫ్రేమ్‌వర్క్ కాపీలు దగ్ధం చేశారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) లేఖ రాసింది. వ్యవసాయ ప్రాథమిక మార్కెట్ కమిటీ (ఎపిఎంసి)లను నిర్వీర్యం చేస్తూ మోడీ సర్కార్ దొడ్డిదారిన తీసుకొచ్చిన జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని రద్దు చేయాలని లేఖలో డిమాండ్ చేసింది. ఎస్‌కెఎం పిలుపులో భాగంగా దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఆందోళనలు, నిరసనలు జరిగాయి. ఫ్రేమ్‌వర్క్ కాపీలను రైతులు దగ్ధం చేశారు. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, జార?ండ్, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక, పుదుచ్చేరి, కేరళ, త్రిపుర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో రైతుల ఆందోళన జరిగింది. హిమాచల్‌ప్రదేశ్ మంచు కురుస్తున్నప్పటకీ ఆందోళన కొనసాగించారు.




అలాగే వివిధ రాష్ట్రాల్లో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆందోళన సాగింది. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఆందోళలో ఎఐకెఎస్ నేతలు హన్నన్ మొల్లా, కృష్ణ ప్రసాద్ తదితర కేంద్ర నాయకత్వం పాల్గొన్నారు. రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని, నోయిడా-గ్రేటర్ నోయిడా జైలులో ఉన్న రైతులను విడుదల చేయాలని, జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని రద్దు చేయాలని, తక్షణమే సమన్వయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై తక్షణమే చర్చించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రైతు సంఘాలు కోరాయి.

## కమల్ అద్వాన్ ఆస్పత్రిపై భీకర దాడులు



గాజా : ఉత్తర గాజాలో పనిచేస్తున్న రెండు ఆస్పత్రుల్లో ఒకటైన కమల్ అద్వాన్ ఆస్పత్రి లక్ష్యంగా ఇజ్రాయిల్ భయంకరంగా దాడులు కొనసాగిస్తునే వుందని, అక్కడి పరిస్థితులు భయానకంగా వున్నాయని ఆ ఆస్పత్రి డైరెక్టర్ హుస్సేన్ అబూ సయీఫ్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే చాలా జాప్యం జరిగిందని, ఇంక ఆలస్యం చేయకుండా వెంటనే అంతర్జాతీయ సమాజం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. ఆస్పత్రిలో పరిస్థితులు చాలా ప్రమాదకరంగా, భీతి గొలిపేలా వున్నాయని చెప్పారు. కాగా ఆస్పత్రిని లక్ష్యంగా చేసుకోలేదంటూ ఇజ్రాయిల్ మిలటరీ ప్రతినిధి తిరస్కరించారు. ఆస్పత్రిపై దాడి జరిగినట్లే తెలియదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 91మంది రోగులు చికిత్స పొందుతున్నారని, సోమవారం ఇజ్రాయిల్ డ్రోన్‌లతో ఆస్పత్రిపై దాడి జరిగిందని సయీఫ్ చెప్పారు. ఆదివారం రాత్రంతా ఈ దాడులు కొనసాగాయన్నారు. ఐసియును, ప్రసూతి వార్డు, ఆపేషన్ థియటర్‌లను బుల్లెట్లు తాకాయని, దీంతో రోగుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని ఆయన చెప్పారు. జనరేటర్ కూడా దెబ్బతిందన్నారు. లోపల వున్న రోగులందరినీ చంపేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ దాడులు కొనసాగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. శీతల గాలులు పాలస్తీనియన్లను గజ గజ వణికిస్తున్నాయి. గత 14 మాసాలుగా కొనసాగుతున్న ఇజ్రాయిల్ సైనిక దాడుల్లో దాదాపు 20లక్షల మంది పాలస్తీనియన్లు నిర్వాసితులయ్యారు. వీరందరూ సరైన నివాసాలు లేక ఆరు బయట వుండాల్సిన పరిస్థితులు కూడా నెలకొన్నాయి. దీంతో గడ్డ కట్టించే శీతాకాలం నుండి వారికి రక్షణ కరువవుతోంది. కప్పుకోవడానికి దుప్పట్లు లేక, మంట వేసుకోవడానికి కర్రలు దొరక్క శిబిరాలు ఛిద్రమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిరుగుల బొంతలా వున్న తాత్కాలిక శిబిరాల్లో పిల్లలకు ఒంటినిండా కప్పడానికి తగినన్ని దుప్పట్లు లేక తల్లుల బాధ వర్ణనాతీతంగా వుందని సహాయ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తాయని, గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేసినపుడల్లా భయపడుతున్నామన్నారు. ఐక్యరాజ్య సమితి ఇప్పటికే ఈ పరిస్థితులపై హెచ్చరికలు జారీ చేసింది. దాదాపు 9,45,000 మందికి శీతాకాలపు సరఫరాలు అవసరమని పేర్కొంది. కానీ ఇవేవీ గాజాలో అందుబాటులో లేవని చెప్పింది.

## సిపిఎం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర కార్యదర్శిగా బాల్‌సింగ్



న్యూఢిల్లీ : సిపిఎం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర నూతన కార్యదర్శిగా బాల్ సింగ్ ఎన్నికయ్యారు. 23 మందితో రాష్ట్ర కమిటీ ఎన్నిక అయింది. అలాగే ఆరుగురుతో రాష్ట్ర కార్యదర్శి వర్గం ఎన్నిక అయింది. సిపిఎం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మహాసభ సూరజ్‌పూర్ జిల్లాలోని బిష్రాంపూర్‌లో జరిగింది. రాష్ట్ర కార్యదర్శిగా ఎంకె నంది రాజకీయ, నిర్మాణ నివేదికను మహాసభలో ప్రవేశపెట్టారు. ఈ నివేదికను ప్రతినిధులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు రామచంద్ర డోమ్, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు జోగేంద్ర శర్మ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. మహిళలు, బాలికలపై అణచివేతకు వ్యతిరేకంగా, దళితులు, గిరిజనులు, మైనారిటీలపై దాడులకు వ్యతిరేకంగా, మతతత్వానికి వ్యతిరేకంగా, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగానికి వ్యతిరేకంగా,

ఒకే దేశం ఒకే ఎన్నికలు అనే ఐదు తీర్మానాలను మహాసభ ఆమోదించింది. రాష్ట్ర కార్యదర్శిగా ఎంకె నంది రిలీవ్ అయ్యారు. నూతన కార్యదర్శిగా బాల్ సింగ్ ఎన్నిక అయ్యారు. గిరిజన నాయకుడైన బాల్‌సింగ్ మెరుగైన పరిస్థితులు, న్యాయమైన వేతనాలు, సామాజిక న్యాయం కోసం స్థానిక కార్మికులు, రైతులు,గిరిజనలను సంఘటితం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

## యుపిలో బిజెపి ఎమ్మెల్యే అరాచకం ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన పోలీసులు



లక్నో : ఉత్తరప్రదేశ్‌లో బిజెపి ఎమ్మెల్యే హరీష్ షక్యాపై అత్యాచారం, మోసం కేసు నమోదైంది. భూమి విషయంలో వివాదానికి సంబంధించి బాధిత కుటుంబానికి చెందిన మహిళపైన ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అత్యాచారానికి పాల్పడ్డారని ఫిర్యాదిదారులు పేర్కొన్నారు. దీంతో స్థానిక కోర్టు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే, ఆయన బంధువులు సహా 16 మందిపై పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బిఎన్‌ఎస్)లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం..బదౌన్ జిల్లాలోని బిల్సీ శాసనసభ స్థానానికి హరీష్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. హరీష్‌తో పాటు ఆయన సోదరుడు సత్యేంద్ర షక్యా, మేనల్లుడు, పలువురు వ్యాపారవేత్తలు సామూహిక అఘాయిత్యం చేశారని, ఫిర్యాదుదారుడిని తప్పుడు కేసులలో ఇరికించి కోట్లాది రూపాయల మేర మోసానికి పాల్పడ్డారు. లలిత్ కుమార్ అనే వ్యక్తికి సంబంధించిన భూమిపై వివాదం ఉంది. ఆ భూమిని రూ.16.50 కోట్లకు విక్రయించాలని ఎమ్మెల్యే, ఆయన బంధువులు కలిసి లలిత్ కుమార్‌పై ఒత్తిడి తెచ్చారు. ఆ భూమి మార్కెట్ విలువ రూ.18 కోట్లు. మార్కెట్ విలువ కంటే తక్కువ ధరకు భూమిని అమ్మేందుకు లలిత్ కుటుంబం నిరాకరించింది. దీంతో వారిపై కక్షపూరిత చర్యలు మొదలయ్యాయి. లలిత్‌ను అత్యాచారం, హత్య కేసులో ఇరికించారు. ఎమ్మెల్యే, ఆయన అనుచర గణం బెదిరింపులకు దిగింది. అంతేకాదు%" %లలిత్‌కు చెందిన భూమిలో కొంత భాగాన్ని ఆక్రమించారు. హరీష్, ఆయన సహచరులు ఇద్దరు సెప్టెంబర్ 17వ తేదీన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తన భార్యపై లైంగికదాడి జరిపారని లలిత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా కోర్టు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే, ఆయన సోదరుడైన రెవెన్యూ క్లర్క్ సత్యేంద్ర సింగ్ షక్యా సహా మొత్తం 16 మందిపై బిఎన్‌ఎస్ కింద కేసు నమోదు చేశామని పోలీస్ సీనియర్ సూపరింటెండెంట్ బ్రిజేష్ కుమార్ సింగ్ తెలిపారు. ఈ విషయాన్ని న్యాయస్థానానికి తెలియజేశామని, విచారణకు సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి ఇన్స్‌పెక్టర్ మనోజ్ కుమార్ సింగ్ నేతృత్వం వహిస్తారని ఆయన చెప్పారు.

## బిల్ క్లింటన్‌కు అస్వస్థత



వాషింగ్టన్: అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ (78) అస్వస్థతకు గురయ్యారు. ఆయన వాషింగ్టన్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని క్లింటన్ వ్యక్తిగత సిబ్బంది వెల్లడించారు. బిల్ క్లింటన్ జ్వరంతో బాధపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని, ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని అన్నారు. తనకు అందుతున్న వైద్య సేవల పట్ల క్లింటన్ సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. క్రిస్మస్ నాటికి ఆయన ఇంటికి తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడిగా బిల్‌క్లింటన్ రెండు సార్లు (1993-2001) పనిచేశారు. 2001 తర్వాత వైట్‌హౌస్‌ను వీడిన ఆయన తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నారు. 2004లో తీవ్ర ఛాతీ నొప్పి, శ్వాసకోస సమస్యలు రావడంతో ఆయనకు నాలుగుసార్లు బైపాస్ సర్జరీ చేశారు. ఏడాది తర్వాత ఊపిరితిత్తులు మళ్లీ దెబ్బతినడంతో తిరిగి ఆస్పత్రిలో చేర్పించారు. 2010లో గుండె సంబంధిత సమస్య రావడంతో మరోసారి శస్త్రచికిత్స చేసి రెండు స్టెంట్లు అమర్చారు. తర్వాత కొద్ది రోజులకు ఆయన పూర్తిగా కోలుకున్నారు. ఇటీవల 2021లో మూత్రనాళ ఇన్‌ఫెక్షన్‌కు చికిత్స తీసుకున్నారు. నవంబర్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో డెమోక్రట్ల తరఫున ఆయన చురుకుగా ప్రచారం నిర్వహించారు.

## డబ్ల్యుహెచ్‌ఓ నుండి వైదొలగనున్న అమెరికా !



లండన్ : ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) నుండి అమెరికా వైదొలగడానికి డొనాల్డ్ ట్రంప్ బృందం చర్యలు తీసుకుంటోందని ఆరోగ్య రంగ నిపుణులు హెచ్చరించారు. ఈ చర్యల వల్ల ప్రపంచ ఆరోగ్య వ్యవస్థపైన తీవ్రమైన ప్రభావం వుంటుందని వారు పేర్కొన్నారు. ట్రంప్ బృంద సభ్యులు తమ ఆలోచనల గురించి నిపుణులకు తెలియచేసిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే ఈ నిర్ణయాన్ని ప్రకటించాలని భావిస్తున్నట్లు బృంద సభ్యులు చెప్పారు. ఇదే గనుక జరిగితే డబ్ల్యుహెచ్‌ఓకు పెద్ద మొత్తంలో నిధులు అందే ఒక మార్గం రద్దవుతుందన్నారు. కరోనా వైరస్ వంటి మహమ్మారులు తలెత్తినపుడు నెలకొనే ప్రజారోగ్య సంక్షోభాలను సమర్ధవంతంగా ఎదుర్కొనే సామర్ధ్యం దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిధుల కొరత తీవ్రంగా వుండనుందున డబ్ల్యుహెచ్‌ఓ తన శాస్త్రీయ బృందాన్ని గణనీయంగా తగ్గించుకోవాల్సి వస్తుందని జార్జిటౌన్ లా ప్రొఫెసర్ గాస్టిన్ హెచ్చరించారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి చైర్మన్ నియామకంపై

### అసంతృప్తి వ్యక్తం చేసిన కాంగ్రెస్




న్యూఢిల్లీ : జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) చైర్‌పర్సన్ నియామకంపై కాంగ్రెస్ మంగళవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎంపిక ప్రక్రియ ప్రాథమికంగా లోపభూయిష్టంగా ఉందని పేర్కొంది. ఎన్‌హెచ్‌ఆర్‌సి చైర్‌పర్సన్ , సభ్యుల ఎంపిక కోసం డిసెంబర్ 18న సెలక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాజ్యసభ , లోక్‌సభ ప్రతిపక్ష నేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలు హాజరయ్యారు. ఈ కమిటీపై కాంగ్రెస్ అసమ్మతి నోట్ విడుదల చేసింది. ఇది పరస్పర సంప్రదింపులు, బహుముఖ సమ్మతి సంప్రదాయాన్ని విస్మరించిందని పేర్కొంది. ముందుగా నిర్ణయించిన ఏకాభిప్రాయ నిర్ణయమని అన్నారు. ఈ ఎంపిక సెలక్షన్ కమిటీ విశ్వసనీయతకు, నిష్పక్షపాత సూత్రాలను దెబ్బతీస్తుంది. చర్చను చేపట్టడానికి, సమిష్టి అభిప్రాయాన్ని తీసుకోవడానికి బదులుగా కమిటీ సంఖ్యాపరమైన మెజారిటీపై ఆధారపడి పేర్లను ఖరారు చేసిందని తెలిపింది. సమావేశంలో లేవనెత్తిన చట్టబద్ధమైన అంశాలను విస్మరించిందని పేర్కొంది. ఎన్‌హెచ్‌ఆర్‌సి అనేది పౌరులందరి ప్రాథమిక హక్కులను, ప్రత్యేకించి సమాజంలోని అణగారిన, అట్టడుగు వర్గాల హక్కులను పరిరక్షించే ఒక ముఖ్యమైన చట్టబద్ధమైన సంస్థ అని స్పష్టం చేసింది. ఎన్‌హెచ్‌ఆర్‌సి చైర్‌పర్సన్ పదవికి జస్టిస్ రోహింటన్ ఫాలీ నారిమన్, జస్టిస్ కుట్టియల్ మాథ్యూ జోసెఫ్‌ల పేర్లను ప్రతిపాదించామని కాంగ్రెస్ పేర్కొంది. సభ్యులుగా జస్టిస్ ఎస్.మురళీధర్, జస్టిస్ అఖిల్ అబ్దుల్ హమీద్ ఖరేషీ పేర్లను సిఫార్సు చేసినట్లు తెలిపింది.

## వాట్సాప్‌పై దాడులకు ఇజ్రాయిల్ కంపెనీయే కారణం

వాషింగ్టన్ : వాట్సాప్‌పై దాడులకు పాల్పడింది పెగాసస్ స్పైవేర్‌ను విక్రయించిన ఇజ్రాయిల్ ఎన్‌ఎస్‌ఓ గ్రూపేనని అమెరికా జిల్లా కోర్టు నిర్ధారించింది. 2019లో వాట్సాప్ యాప్ వేసిన దావాను పురస్కరించుకొని న్యాయస్థానం ఈ మేరకు తీర్పు చెప్పింది. యాప్‌కు చెందిన 1,400 పరికరాలలో (డివైస్‌లు) ఉల్లంఘనలు జరిగాయని వాట్సాప్ ఫిర్యాదు చేసింది. అమెరికా కంప్యూటర్ ఫ్రాడ్ అండ్ అబ్యూస్ యాక్ట్ (సీఎఫ్ఏఏ)ను, వాట్సాప్‌నకు చెందిన సొంత సర్వీసు నిబంధనలను ఎన్‌ఎస్‌ఓ ఉల్లంఘించిందని న్యాయమూర్తి ఫిలిస్ హామిల్టన్ తేల్చారు.

న్యాయమూర్తి ఏమన్నారు? 'తన క్లయింట్లు వాట్సాప్ అప్లికేషన్ ఆధునిక వెర్షన్‌ను ఉపయోగించుకునేందుకు ఎన్‌ఎస్‌ఓకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు (పెగాసస్) అనుమతించాయి. ఈ ఆధునిక వెర్షన్‌ను వాట్సాప్ ఇన్‌స్టాలేషన్ సర్వర్ లేదా డబ్ల్యూఐఎస్ అని పిలుస్తారు. ఎన్‌ఎస్‌ఓ క్లయింట్లు సిఫర్ ఫైల్స్‌ను పంపేందుకు ఈ సర్వర్ ఉపకరిస్తుంది. సిఫర్ ఫైల్స్ సాయంతో క్లయింట్లు తాము ఎంచుకున్న వినియోగదారులపై నిఘా పెట్టవచ్చు. ఇది సీఎఫ్ఏఏను, కాంట్రాక్ట్‌ను ఎన్‌ఎస్‌ఓ ఉల్లంఘించడమే అవుతుందని వాట్సాప్ ఫిర్యాదు చేసింది' అని న్యాయమూర్తి వివరించారు. కోర్టు ఆదేశాలను పాటించడంలో ఎన్‌ఎస్‌ఓ విఫలమైందని కూడా ఆయన తెలిపారు. పెగాసస్ సోర్స్ కోడ్ కేవలం ఇజ్రాయిల్‌లో నివసిస్తున్న ఆ దేశ పౌరులకు మాత్రమే అందుబాటులో ఉంటుందంటూ ఎన్‌ఎస్‌ఓ చేసిన వాదన ఆచరణ సాధ్యం కాదని న్యాయస్థానం అభిప్రాయపడింది. 2021లో మీడియా సంస్థలు పరిశోధనలు జరిపినప్పుడు తన వినియోగదారుల జాబితాను బయటపెట్టేందుకు ఎన్‌ఎస్‌ఓ నిరాకరించింది. అయితే పెగాసస్ స్పైవేర్ సాయంతో ప్రతిపక్ష నేతలు, పాత్రికేయులు, న్యాయవాదులు, హక్కుల కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్న విషయం విదితమే. మీడియా సంస్థలు బయటపెట్టిన అంశాలపై విచారణ జరపాలని 2021లో సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిపై ఏర్పడిన సాంకేతిక కమిటీ ఐదు ఫోన్లలో మాల్‌వేర్‌ను గుర్తించింది. అయితే అది పెగాసస్ అవునా కాదా అనేది చెప్పలేదు. పెగాసస్ స్పైవేర్‌ను కొనుగోలు చేసి దానిని వినియోగించానా లేదా అనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ధృవీకరించలేదు. అలాగే తోసిపుచ్చనూ లేదు.

## 5, 8 తరగతులకు డిటెన్షన్ విధానం

న్యూఢిల్లీ : కేంద్రీయ విద్యాలయాల్లోని 5, 8 తరగతుల విద్యార్థులకు 'డిటెన్షన్' విధానాన్ని తిరిగి పెడుతున్నారు. ఇకపై వార్షిక పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు మళ్లీ ఆ తరగతుల్లోనే చదవాల్సి వుంటుంది. 2019లో విద్యా హక్కు చట్టాని(ఆర్‌టిఇ)కి సవరణ చేయడంతో 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు ఇప్పటికే ఈ రెండు తరగతుల విద్యార్థులకు నో డిటెన్షన్ విధానాన్ని ఎత్తివేశాయి. రెగ్యులర్ పరీక్షలు నిర్వహించిన తర్వాత ఒక విద్యార్థి పై తరగతికి ప్రమోట్ కాలేకపోయిన పక్షంలో ఫలితాలు వెలువడిన రెండు మాసాల వ్యవధిలో మళ్ళీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తారు. ఆ పరీక్షలో కూడా ప్రమోషన్ ప్రమాణాలు అందుకోలేని పక్షంలో ఆ విద్యార్థి మళ్లీ అదే తరగతిలో చదవాల్సి వుంటుందని గెజిట్ నోటిఫికేషన్ పేర్కొంది. అదే తరగతిలో ఆ విద్యార్థి మళ్లీ చదివే క్రమంలో తరగతి ఉపాధ్యాయులు ఆ విద్యార్థికి, తల్లిదండ్రులకు అవసరమైన మార్గనిర్దేశనం చేస్తారు. వివిధ దశల్లో విద్యార్థి నేర్చుకునే క్రమంలో లోపాలు, లొసుగులు వుంటే వాటిని సరిదిద్దుతారని ఆ నోటిఫికేషన్ పేర్కొంది. ప్రాథమిక విద్య పూర్తయ్యేవరకు ఏ విద్యార్థిని ఏ స్కూలు నుండి బహిష్కరించరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సైనిక స్కూళ్ళతో సహా కేంద్ర ప్రభుత్వం నిర్వహించే 3వేల స్కూళ్ళకు పైగా ఈ నోటిఫికేషన్ వర్తిస్తుందని విద్యా శాఖ సీనియర్ అధికారులు పేర్కొన్నారు. స్కూలు విద్య అనేది రాష్ట్రానికి సంబంధించిన అంశమైనందున, రాష్ట్రాలు ఇందుకు సంబంధించి తమ స్వంత నిర్ణయాలు తీసుకోవచ్చు. హర్యానా, పుదుచ్చేరిలు ఇంతవరకు ఏ నిర్ణయం తీసుకోలేదు. కాగా మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు మాత్రం ఈ విధానాన్ని కొనసాగిస్తున్నాయని సీనియర్ అధికారి తెలిపారు.

## బద్దలైన పురాతన అగ్నిపర్వతం ఎగసిపడుతున్న లావా..!

అమెరికా : అమెరికా హవాయి బిగ్ ఐలాండ్‌లోని అతి పురాతనమైన కిలోవెయా అగ్నిపర్వతం తెల్లవారుజామున 2 గంటల సమయంలో బద్దలయ్యింది. దీంతో అగ్నిపర్వతం నుంచి 80 మీటర్ల (260 అడుగులు) ఎత్తు వరకు లావా ఎగసిపడుతున్న వీడియోలను అమెరికా వోల్కనాలజిస్టులు విడుదల చేశారు. అధికారుల వివరాల ప్రకారం కిలోవేయా అగ్నిపర్వత విస్ఫోటన పగుళ్ల నుంచి సల్ఫర్ డై ఆక్సైడ్ వాయువు విడుదలవుతుందని, అది వాతావరణంలోని ఇతర వాయువులతో కలిసి ప్రతిస్పందించే అవకాశం ఉందని అన్నారు. ఈ ప్రమాదకర వాయువులు స్థానికులను, జంతువులను, పంటలను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలను వెంటనే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నామన్నారు. హవాయి దీవులలో ఉన్న చురుకైన అగ్నిపర్వతాలలో ఇదీ ఒకటి అని తెలిపారు. 1983 వ సంవత్సరం నుంచి కిలోవెయా అగ్నిపర్వతం క్రియాశీలంగా ఉందని, అప్పుడప్పుడు ఇందులో స్వల్ప స్థాయిలో విస్ఫోటనాలు సంభవిస్తుంటాయన్నారు. ఈ వరుసలో ప్రపంచంలోనే అతిపెద్ద అగ్నిపర్వతమైన మౌనా లోవా కూడా ఉందని అధికారులు వివరించారు.

## సిపిఎం మధ్యప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా జస్విందర్ సింగ్

న్యూఢిల్లీ: సిపిఎం మధ్యప్రదేశ్ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా జస్విందర్ సింగ్ తిరిగి ఎన్నికయ్యారు. 30 మందితో రాష్ట్ర కమిటీని కూడా సోమవారం ఎన్నిక అయింది. 11 మందితో రాష్ట్ర కార్యదర్శి వర్గం ఎన్నిక అయింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లాలోని బిఆర్ అంబేద్కర్ స్వగ్రామం మాహులో జరిగిన సిపిఎం మధ్యప్రదేశ్ రాష్ట్ర మహాసభ ముగిసింది. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు సుభాషిణి అలీ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ సవాళ్లను వివరించి, వాటిని ఎదుర్కొనేందుకు పార్టీ, వామపక్షాల బలాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆర్ఎస్ఎస్, బిజెపి దాడుల నుంచి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే, కేంద్ర కమిటీ సభ్యులు ఆర్. అరుణ్ కుమార్ రాజకీయ, సంస్థాగత అంశాలను నొక్కి చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి జస్విందర్ సింగ్ రాజకీయ, సంస్థాగత నివేదికను ప్రవేశపెట్టారు. 26 జిల్లాల నుంచి 198 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. నివేదికపై జరిగిన చర్చలో 47 మంది పాల్గొన్నారు. అనంతరం నివేదికను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎనిమిది తీర్మానాలను కూడా మహాసభ ఆమోదించింది.



# రూపాయి 100కు పడొచ్చు..!

## ఆల్‌టైం కనిష్టంతో ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి

ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోవచ్చని అంచనాలు వెలుపడుతున్నాయి. గడిచిన ఐదేళ్లలో 20 శాతం పతనం కాగా.. వచ్చే ఐదేళ్లలోనూ ఇదే స్థాయిలో క్షీణించవచ్చని అంచనా. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ అమాంతం పడిపోవడంతో దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనుంది. గత వారం డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ రూ.85 దిగువకు పడిపోయింది. ఇది రూపాయి చరిత్రలోనే అత్యంత కనిష్ట విలువ. 2030 నాటికి అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 100కు పడిపోవచ్చని దిక్వింట్ ఓ కథనంలో వెల్లడించింది. 2019లో డాలర్‌తో రూపాయి విలువ 70గా ఉంది. గడిచిన ఐదేళ్లలో 20 శాతం పతనమై 85కు దిగజారింది. వచ్చే ఐదేళ్లలోనే మరో 20 శాతం పడిపోయే అవకాశాలున్నాయని అంచనాలు వెలుపడుతున్నాయి. 2029 డిసెంబర్ నాటికి 100కు దిగువకు పతనం కావొచ్చని అంచనా. 2025 డిసెంబర్ నాటికి 87-88 మధ్య ఉండొచ్చని.. 2027 నాటికి రూ.95కు క్షీణించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2029 నాటికి మూడో సారి మోడీ ప్రభుత్వ పదవీ కాలం పూర్తి కానుంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ బలహీనంగా ఉండటంతో ఇప్పటికే వాణిజ్య లోటు అమాంతం పెరుగుతోంది. ఈ ఏడాది నవంబర్‌లో ఎగుమతులు తగ్గి.. దిగుమతులు ఎక్కువగా ఉండటంతో 37 బిలియన్ డాలర్లు మించి పోయింది. రూపాయిపై ఒత్తిడితో ఏప్రిల్ష్ నవంబర్ కాలంలో మొత్తం వాణిజ్య లోటు 83 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. ఈ ఏడాది తొలి తొమ్మిది మాసాల్లో విదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.1 లక్ష కోట్లు రాగా.. రూ.1.6 లక్షల కోట్ల ఎఫ్‌పిఐలు తరలిపోయాయి. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలుపొందినప్పటి నుంచి డాలర్‌కు డిమాండ్ పెరగడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొంది. దీంతో గడిచిన మూడు నెలల్లోనే ఆర్‌బిఐ వద్ద విదేశీ మారకం నిల్వలు 50 బిలియన్ డాలర్లు తరిగిపోయాయి.

# జియోకు టారీఫ్‌ల భారీ దెబ్బ

ఉచితం, తక్కువ టారీఫ్‌ల పేరుతో మార్కెట్లోకి వచ్చిన రిలయన్స్ జియోకు ఇటీవల ఖాతాదారులు వరుసగా షాక్ ఇస్తున్నారు. ఈ ఏడాది జులైలో రిలయన్స్ జియో తొలుత భారీగా టారీఫ్‌లను పెంచడం.. ఆ బాటలోనే భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు 27 శాతం వరకు టారీఫ్‌లను పెంచేశాయి. దీంతో వినియోగదారులపై ఆర్థిక భారం నెలకొంది. చౌక ధరల్లో ప్లాన్లను అందిస్తున్న బిఎస్ఎన్ఎల్‌ను ఎంచుకుంటున్నారు. హెచ్చు ఛార్జీలతో అత్యధికంగా రిలయన్స్ జియో నష్టపోవడం విశేషం. మరోటెల్కో వొడాఫోన్ ఐడియా తన ఖాతాదారులను కోల్పోతోంది. అక్టోబర్ నెలలో ఎయిర్‌టెల్‌కు మాత్రం మద్దతు లభించింది. మరోవైపు ప్రభుత్వ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్‌లోకి వరుసగా నాలుగు నెలలుగా లక్షలాది మంది వచ్చి చేరుతున్నారు. ఈఏడాది అక్టోబర్ నెలలోనూ అదే రిపీట్ అయ్యింది. ప్రయివేటు టెల్కోలు జియో, వొడాఫోన్ ఐడియాలు భారీగా వినియోగదారులను కోల్పోయాయి. ఎయిర్‌టెల్ మాత్రం కొత్త ఖాతాదారులను జోడించుకోగలిగింది. ట్రాయ్ గణంకాల ప్రకారం.. గడిచిన అక్టోబర్ నెలలో ఎయిర్‌టెల్ కొత్తగా 19.29 లక్షల ఖాతాదారులను పొందింది. ఇంతక్రితం నెలలో ఈ కంపెనీ 14.35 లక్షల మంది వినియోగదారులను పోగొట్టుకుంది. సెప్టెంబర్ నెలలో జియో దాదాపు 79.7 లక్షల మంది




యూజర్లను కోల్పోగా.. అక్టోబర్‌లో మరో 37.60 లక్షల మంది ఆ నెట్‌వర్క్‌కు గుడ్‌బై చెప్పారు. వొడాఫోన్ ఐడియాను మరో 19.77 లక్షల మంది యూజర్లు ఆ నెట్‌వర్క్‌కు వీడారు. అక్టోబర్ నెలలో బిఎస్ఎన్ఎల్ కొత్తగా మరో 5 లక్షల మంది ఖాతాదారులను పొందింది. ఇంతక్రితం సెప్టెంబర్‌లో కూడా 8.5 లక్షల ఖాతాదారులను జోడించుకుంది. ఆగస్టులో 25.3 లక్షల మంది, అంతక్రితం నెల జులైలోనూ 29.3 లక్షల మంది కొత్తగా వచ్చి చేరారు. నాలుగు మాసాల్లో బిఎస్ఎన్ఎల్ 68 లక్షల పైనా ఖాతాదారులను సంపాదించుకుంది. టెలికం దిగ్గజం రిలయన్స్ జియో అక్టోబర్‌తో ముగిసిన నాలుగు మాసాల్లో మొత్తంగా 1.65 కోట్ల ఖాతాదారులను పొగొట్టుకుంది. దీంతో 39.9 శాతం మార్కెట్ వాటా కలిగి ఉంది. ఎయిర్‌టెల్ 33.50 శాతం, వొడాఫోన్ ఐడియా 18.30 శాతం, బిఎస్ఎన్ఎల్ 8.50 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

# సోషల్ మీడియా ట్విట్టర్ ఎక్స్ యూజర్లకు ఎలాన్ మస్క్ బిగ్ షాక్.. ధరల పెంపు..!

ఎక్స్ యూజర్లకు ఎలాన్ మస్క్ మరో బిగ్ షాక్ ఇచ్చారు. ఇప్పటి వరకు ఉన్న ప్రీమియం ప్లస్ ధరలను పెంచినట్లు స్పష్టం చేశారు. Elon Musk X తన టాప్-టైర్ సబ్‌స్క్రిప్షన్ సర్వీస్ (ప్రీమియం ప్లస్) ధరలను గ్లోబల్ మార్కెట్‌లతో సహా భారతదేశంలోని పెంచింది. కొత్త ధరలు డిసెంబర్ 21 నుండి అమలులోకి వచ్చాయి. దీని వలన భారతదేశంలోని వినియోగదారులు నెలకు రూ. 1,750 చెల్లించవలసి ఉంటుంది. ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం ఎక్స్ సేవలు ఇప్పుడు భారతదేశంలో మరింత ప్రియం అయ్యాయి. ఎక్స్ ప్రీమియం ప్లస్ ధరలను పెంచినట్లు ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ప్రకటించారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఉన్న చాలా దేశాల్లో ఎక్స్ ప్రీమియం ధరలు పెరగగా. తాజాగా భారత్ దేశంలోనూ పెంచుతున్నట్లు వెల్లడించారు. ఈ కొత్త



ధరలు ఇప్పటికే అమలులోకి వచ్చాయి. ఇప్పటికే ప్రీమియం ప్లస్ ప్లాన్ తీసుకున్నవారు తప్ప మిగిలినవారంతా కొత్త ధరల ప్రకారమే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

ఇక నుంచి ప్రీమియం ప్లస్ ప్లాన్ సబ్‌స్క్రైబర్లు ప్రస్తుతం ఉన్న ధర కంటే 35 శాతం ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. అమెరికాలో మార్కెట్లో దీని ధర ఏకంగా 40 శాతం వరకు పెంచినట్లు తెలుస్తోంది. భారత్‌లో ఇప్పటి వరకు ఎక్స్ ప్రీమియం ధర నెలకు రూ.1,300 ఉండగా.. ఇకపై రూ.1,750 చెల్లించాలి. అంటే ఏడాది మొత్తానికి రూ.18,300 ఎక్స్ ప్రీమియం ప్లస్ వారు చెల్లించాల్సి ఉంటుంది. భారత్‌తో పాటు కెనడా, నైజీరియాలో కూడా ఇంతే పెంచారు. అన్నిచోట్ల ఒకేలా కాకుండా ప్రాంతాలు, పన్నుల బట్టి ధరలు మారుతాయి. ఈ ధరలు పెంచేందుకు అనేక కారణాలున్నాయని ఎలాన్ మస్క్ అంటున్నారు. ఈ కొత్త ప్లాన్ ప్రకారం యూజర్లకు యాడ్ ఫ్రీ కంటెంట్ చూసే అవకాశం లభిస్తుంది. అలాగే కంటెంట్ క్రియేటర్లు మరింత డబ్బు సంపాదించుకునేందుకు అనుకూలంగా ఉంటుంది. ప్రకటనలు ఎన్నిసార్లు చూశారు అనేదే కాకుండా ఏ కంటెంట్ ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు అనే దాన్ని పరిగణనలోకి తీసుకోబోతున్నారు. ఇంకా ఎన్నో సరికొత్త ఫీచర్లు అందుబాటులోకి రానున్నట్లు మస్క్ ప్రకటించారు.

# బ్యాంకు లాకర్ నుంచి బంగారం చోరీకి గురైతే ఎంత డబ్బు వస్తుంది?



బ్యాంకులు తమ సొంత షరతులను సాకుగా చూపుతూ ఖాతాదారులను వెనకేసుకురావడం చాలాసార్లు చూశాం. అయితే బ్యాంకులు మీ వస్తువులు లాకర్లో పెట్టే ముందు ఏదైనా నష్టం జరిగితే తమ బాధ్యత కాదని పేర్కొంటుంటాయి. అందుకే ముందు బ్యాంకు లాకర్ నియమ నిబంధనలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. విలువైన వస్తువులు, ఆభరణాలు ఇంట్లో ఉంచుకోవడం సురక్షితం కాదని భావించి తమ విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో ఉంచుతారు. అయితే ఈ లాకర్లు దొంగతనానికి గురైతే ప్రజలు ఏమి చేయాలి? లక్నోలో జరిగిన ఓ ఘటన శనివారం రాత్రి నుంచి దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఉత్తరప్రదేశ్ రాజధాని చిన్హాట్ ప్రాంతంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ బ్రాంచ్‌లోకి ప్రవేశించిన దొంగలు గోడను కూలగొట్టి, ఆపై 42 లాకర్లను హ్యాక్ చేశారు. కోట్ల విలువైన నగలు, విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన %ూఖీ% (స్పెషల్ టాస్క్ ఫోర్స్) ఈ విషయంపై దర్యాప్తు చేస్తోంది. అయితే బ్యాంకు లాకర్‌లో ఉంచిన మీ నగలు చోరీకి గురైతే దాని విలువ మీకు అందుతుందా అనేది ప్రశ్న తలెత్తుతోంది. చోరీరి గురైతే ఎంత వస్తుంది? దీని గురించి నిబంధనలు ఏం చెబుతున్నాయి? చాలా బ్యాంకులు విలువైన వస్తువులు లేదా ఆభరణాలను ఉంచడానికి లాకర్లను అందిస్తాయి. అన్ని బ్యాంకుల శాఖల్లోనూ ఇదే పరిస్థితి లేదు. వారు భద్రతా కారణాల దృష్ట్యా కొన్ని శాఖలలో మాత్రమే అందిస్తారు. ప్రజలు తమ వస్తువులను ఉంచి, ఆ లాకర్ కోసం ప్రతి సంవత్సరం బ్యాంకుకు నిర్ణీత అద్దె చెల్లిస్తారు. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో బ్యాంకులు ప్రజల నుండి లాకర్ అద్దెను వసూలు చేస్తాయి. లాకర్లను ఉంచడానికి సంబంధించి ప్రజలకు ఎలాంటి హక్కులు, బాధ్యతలు ఉన్నాయో తెలుసుకునేందుకు లాకర్ ఒప్పందం కూడా చేయబడుతుంది. ఈ ఒప్పందంపై బ్యాంక్, కస్టమర్ ఇద్దరూ సంతకం చేస్తారు. గత సంవత్సరం %=దీ×% (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) కొత్త లాకర్ ఒప్పందాన్ని జారీ చేయాలని కోరింది. బ్యాంకులు కూడా జారీ చేశాయి. ఇప్పుడు అసలు ప్రశ్నకు వస్తే, దొంగతనం జరిగితే బ్యాంకులు ఎంత డబ్బు ఇస్తాయి? నిబంధనల ప్రకారం.. బ్యాంకు నిర్లక్ష్యం వల్ల లాకర్‌లో ఉంచిన వస్తువుకు నష్టం వాటిల్లితే బ్యాంకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

# స్విగ్గీలో నిమిషానికి 158 బిర్యానీలు ఆర్డర్లు..

ఈ ఏడాది స్విగ్గీలో నిమిషానికి 158 బిర్యానీలు ఆర్డర్లు వచ్చినట్లు స్విగ్గీ సంస్థ ఓ రిపోర్టు విడుదల చేసింది. ఆ రిపోర్టులో ఆసక్తికరమైన విషయాలు బయట పడ్డాయి. ఈ ఏడాది భారతదేశంలో 83 మిలియన్ల బిర్యానీ ఆర్డర్‌లు వచ్చినట్లు చెప్పారు. జనవరి 1, 2024 నుంచి నవంబర్ 22, 2024 మధ్య సేకరించిన డేటాపై ఈ నివేదకను విడుదల చేశారు. 2024 సంవత్సరానికి సంబంధించిన ఓ నివేదికను విడుదల చేసింది. ఈ రిపోర్టులో సంచలన విషయాలు బయటపడ్డాయి. జనవరి 1, 2024 నుంచి నవంబర్ 22, 2024 మధ్య సేకరించిన డేటాపై ఈ నివేదకను విడుదల చేశారు. గత సంవత్సరం మాదిరిగానే, బిర్యానీ భారతదేశంలో పాపులర్‌గా నిలిచింది. అత్యంత ప్రజాదరణ పొందిన ఫుడ్‌గా బిర్యానీ నిలిచింది. 2024లో స్విగ్గీ 83 మిలియన్ల బిర్యానీ ఆర్డర్‌లను అందుకుంది. దీని ప్రకారం దేశంలో నిమిషానికి 158 బిర్యానీలు (ప్రతి సెకనుకు దాదాపు 2 ఆర్డర్‌లు) ఆర్డర్ వచ్చాయి. బిర్యానీ తర్వాత, స్విగ్గీ దోస ప్రజాదరణ పొందింది. అందులో ఈ సంవత్సరం 23 మిలియన్ ఆర్డర్‌లను వచ్చినట్లు స్విగ్గీ తెలిపింది. చికెన్




బిర్యానీని ఎక్కువ మంది ఇష్టపడినట్లు తెలిపింది. స్విగ్గీకి ఈ ఏడాది 49 మిలియన్ ఆర్డర్లు వచ్చాయి. ఈ స్విగ్గీ ఆర్డర్‌లలో ఎక్కువ భాగం దక్షిణాది రాష్ట్రాల ప్రజలే ఉండడం గమనార్హం. . 2024లో 9.7 మిలియన్ బిర్యానీ ఆర్డర్‌లతో "బిర్యానీ లీడర్‌బోర్డ్"లో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. దాని తర్వాత బెంగళూరు (7.7 మిలియన్ ఆర్డర్లు), చెన్నై (4.6 మిలియన్లు) ఉన్నాయి. రాత్రి 12 నుండి 2 గంటల మధ్య చికెన్ బర్గర్స్‌ను ఎక్కువ మంది ఆర్డర్ చేసుకోగా, బిర్యానీ దాని తర్వాత స్థానంలో ఉంది. రైళ్లలో సర్వసాధారణంగా ఆర్డర్ చేయబడిన ఆహారంలో బిర్యానీ కూడా ఒకటి అని స్విగ్గీ వెల్లడించింది. భారతదేశంలో రంజాన్ 2024 సందర్భంగా ప్లాట్‌ఫారమ్ ద్వారా సుమారు 6 మిలియన్ ప్లేట్ల బిర్యానీని ఆర్డర్ చేసినట్లు సంవత్సరం ప్రారంభంలో స్విగ్గీ వెల్లడించింది.

# వరుస నష్టాల నుంచి ఉపశమనం

ౖత వారం అన్ని సెషన్లలో భారీ నష్టాలను ౖవి చూసిన దేశీయ స్టాక్ మార్కెట్లకు ోమవారం ఎట్టకేలకు ఉపశమనం ౖభించింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ానుకూల సంకేతాలు, ఇప్పటికే భారీగా ౖడిపోయిన సూచీల ధరల నేపథ్యంలో ౖదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. దీంతో ౖఎస్‌ఇ సెన్సెక్స్ 499 పాయింట్లు పెరిగి '8,489కి చేరింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 166 ాయింట్లు రాణించి రూ.23,753 వద్ద ౖుగిసింది. దీంతో ఐదు సెషన్ల వరుస నష్టాలకు ౖేక్ పడినట్లయ్యింది. అమెరికాలో ద్రవ్యోల్బణం ాస్త తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు



వెలువడడం ఆసియా సహా భారత మార్కెట్లలోనూ సానుకూల సంకేతాలు మార్కెట్లకు మద్దతును అందించాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతున్న నేపథ్యంలో శనివారం అవుతున్నప్పటికీ.. స్టాక్ మార్కెట్లు ట్రేడింగ్ కానున్నాయి.

ఈ మేరకు బిఎస్ఇ, ఎన్ఎస్ఇ ప్రకటించాయి. ఉదయం 9 గంటల నుంచి 3.30 గంటల వరకు ఈక్విటీ ట్రేడింగ్, కమొడిటీ ట్రేడింగ్ సాయంత్రం 5 గంటల వరకు జరగనుందని వెల్లడించాయి.

# హోండా, నిస్సాన్ కంపెనీల విలీనం

జపాన్‌కు చెందిన రెండు దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీలు హోండా, నిస్సాన్ పరస్పరం విలీనం కానున్నాయి. ఈమేరకు ఇరు సంస్థలు విలీన ప్రణాళికలను ప్రకటించాయి. 2025 జూన్ నాటికి చర్చలు పూర్తి చేసి 2026 ఆగస్టు నాటికి విలీనాన్ని పూర్తి చేయాలని ఇరు కంపెనీలు నిర్దేశించుకున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) మార్కెట్లో పోటీతత్వాన్ని పెంచడం, టెస్లా, చైనా వాహన తయారీదారు బివైడి వంటి ప్రత్యర్థులను ఎదుర్కోవాలని భావిస్తున్నాయి. నిస్సాన్ జాయింట్ హోల్డింగ్ కంపెనీకి హోండా నాయకత్వం వహిస్తుందని హోండా ప్రెసిడెంట్ తోషిహిరో మిబే పేర్కొన్నారు. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాలు తయారు చేయడంలో నిస్సాన్‌కు చాలా ఏళ్లుగా అనుభవం ఉందని.. ఇది హోండాకు దాని సొంత ఇవిలు, తదుపరి తరం హైబ్రిడ్ వాహనాలు అభివృద్ధి చేసుకోవడంలో సహాయపడుతుందన్నారు. ఆయన చెప్పారు. ఈ విలీనంతో దాదాపు రూ.4 లక్షల కోట్లకు పైగా విలువ చేసే కంపెనీగా ఏర్పడనుందని ఇరు సంస్థలు ప్రకటించాయి. దీంతో రెండు సంస్థలు అమ్మకాల పరంగా ప్రపంచంలో మూడో అతిపెద్ద వాహన తయారీదారుగా అవతరించనున్నాయి.

# నిద్రపోయే ముందు పసుపు పాలు తాగితే శరీరానికి ఏం జరుగుతుందో తెలుసా?



వైద్య ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన పదార్థం పసుపు. పసుపు ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన మరియు సహజమైన ఔషధ పదార్థాలలో ఒకటి. ముఖ్యంగా, పసుపు రోగనిరోధక శక్తిని పెంచడానికి మరియు తాపజనక రుగ్మతలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు.కానీ దాని ప్రయోజనాలు అక్కడ ఆగవు. అలాగే పసుపు మరియు పాలు సహజ యాంటీ బయోటిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ రెండు సహజ పదార్థాలను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల వివిధ వ్యాధులు మరియు ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. ముఖ్యంగా పసుపు పొడిని కొద్దిగా గోరువెచ్చని పాలలో కలిపి తీసుకుంటే, అసంఖ్యాకమైన అనేక ఆరోగ్య సమస్యలకు ఇది ప్రభావవంతంగా ఉంటుంది. పర్యావరణంలో హానికరమైన టాక్సిన్స్ మరియు హానికరమైన సూక్ష్మజీవులను ఎదుర్కోవడానికి ఇది సమర్థవంతమైన పరిష్కారం. గోల్డెన్ మిల్క్ అని పిలువబడే పసుపు పాలు మీ ఆరోగ్యానికి ఒక వరం. ఇది చలికాలంలో మీ శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. చలికాలంలో పడుకునే ముందు మన ఇంట్లో పెద్దలు గోరువెచ్చని పసుపు పాలు తాగడం మీరు చూసే ఉంటారు. బాగా, అలా చేయడానికి చాలా కారణాలు ఉన్నాయి. పాలు మన శరీరానికి రోజూ కావాల్సిన పోషకాల నిల్వ. ఇందులో కాల్షియం, విటమిన్ డి, విటమిన్ ఎ, విటమిన్ బి2, విటమిన్ బి12, జింక్, పొటాషియం, ఫాస్పరస్ మరియు సెలీనియం ఉంటాయి.

పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శోథ నిరోధక స్వభావం కలిగి ఉంటుంది మరియు మీ శరీరాన్ని సాధారణ జలుబు మరియు ఫ్లూ నుండి రక్షిస్తుంది. మీరు సీజనల్ జ్వరం, ముక్కు కారటం మరియు దగ్గుతో బాధపడుతుంటే, మీరు ప్రతిరోజూ పసుపు పాలు తీసుకోవాలి. ఎందుకంటే ఇది రికవరీ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. మీరు తరచుగా ఉబ్బరం మరియు అజీర్ణంతో బాధపడుతుంటే, మీ చివరి భోజనంగా ఒక గ్లాసు వెచ్చని పసుపు పాలు తినండి. ఇది మీ కడుపుని నయం చేస్తుంది మరియు జీర్ణ ప్రక్రియలో సహాయపడుతుంది.

దయాబెటిస్ ఉన్న రోగులు కూడా ఈ కలయికను సురక్షితంగా తీసుకోవచ్చు. ఎందుకంటే ఇది ఇన్ఫ్లమేటరీ సైటోకిన్‌లను తగ్గిస్తుంది. అదనంగా, ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. పడుకునే ముందు ఒక గ్లాసు గోరువెచ్చని పసుపు పాలు తాగడం వల్ల మంచి నిద్ర వస్తుంది. మీకు నిద్రలేమి సమస్య ఉంటే లేదా రాత్రికి చాలా సార్లు మేల్కొలపండి, మీరు మీ సాధారణ పసుపు పాలను త్రాగాలి. పసుపు పాలు రికవరీ రేటును వేగవంతం చేస్తుంది. అంతర్గత గాయం లేదా మంటను కూడా నయం చేస్తుంది. మీ శరీరం విశ్రాంతి సమయంలో విశ్రాంతి తీసుకుంటుంది కాబట్టి, శరీరం దాని మరమ్మత్తు పనిని చేయడానికి ఇది సమయం. పసుపును పాలు, దాల్చిన చెక్క, నల్ల మిరియాల పొడి మరియు బెల్లం కలిపి మొత్తం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పసుపును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వృద్ధాప్య సంకేతాలను ఆలస్యం చేయవచ్చు, చక్కటి గీతలు, ముడతలు మరియు చర్మం మెరిసేలా చేస్తుంది.

# చలికాలంలో గర్భిణీ స్త్రీలకు రోగనిరోధక శక్తి కోసం...



చలికాలం చాలా మందికి అనేక వ్యాధులను తెచ్చిపెడుతుంది. ఈ సీజన్‌లో జలుబు, ఫ్లూ, వైరల్, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు వంటి సాధారణ రోగాల బారిన ఎవరైనా పడవచ్చు. ఇక ముఖ్యంగా చలి అంటే అలర్జీ ఉన్నవారు సమస్యలను తీవ్రంగా ఎదుర్కోవచ్చు. ఇక ఈ సమయంలో గర్భిణీ స్త్రీలు తమను తాము మరింత జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. తక్కువ కాలానుగుణ మార్పుల కారణంగా రోగనిరోధక శక్తి బలహీనపడవచ్చు. అటువంటి పరిస్థితిలో గర్భిణీ స్త్రీలు ఆహారంలో కొన్ని మార్పులను చేసి హెల్దీ ఫుడ్‌గా మార్చొచ్చు. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. చాలా మంది గర్భిణీ స్త్రీలు మొత్తం 9 నెలల అనుభవంలో గ్యాస్, కడుపు ఉబ్బరాన్ని అనుభవిస్తారు. ఈ సందర్భంలో వెల్లుల్లి తినవచ్చు. వెల్లుల్లిలో సల్ఫర్ పరిమాణం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది గ్యాస్‌ను తొలగించడమే కాకుండా శరీరానికి వేడిని అందిస్తుంది. మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా ఇది ఒక గొప్ప ఆప్షన్. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంది. మార్నింగ్ సిక్నెస్, వికారం వంటి సమస్యల నుంచి తప్పించుకోవడానికి ఇది సహాయపడుతుంది. ఆహారంలో అల్లం చేర్చుకోవడం వల్ల జీర్ణశక్తిని పెంపొందించడంతో పాటు పొట్ట సమస్యల నుంచి బయటపడవచ్చు. అల్లం శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. అందుకే దీన్ని గర్భిణీలు డైట్‌లో తప్పనిసరిగా చేర్చుకోవాలి. పసుపులో యాంటీ వైరల్, యాంటీ సెప్టిక్ లక్షణాలు ఉన్నాయి. చలికాలంలో పసుపు పాలు తాగితే ముఖ్యంగా గర్భిణుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది శీతాకాలంలో గర్భధారణ సమయంలో జలుబు, దగ్గు నుండి కూడా ఉపశమనం కలిగిస్తుంది. ఈ పండు సహజమైన డిటాక్సిఫైయర్ మరియు విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఐరన్ గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకం. ఈ పండును మీ ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇది ఐరన్ ను చాలా సులభంగా గ్రహించడంలో మీకు సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఆవు పాలు రోజూ ఒక గ్లాసు ఆవు పాలు తాగడం వల్ల చలికాలంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో ఉండే లాక్టోఫెర్రిన్ అనే మూలకం వైరస్‌ల బారిన పడకుండా కాపాడుతుంది. ఈ మూలకం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడానికి ఆవు పాలలో పసుపును కూడా వేయవచ్చు.

# నీరు త్రాగేటప్పుడు చేసే ఈ తప్పులు

అన్ని శరీర వ్యవస్థల సజావుగా పనిచేయడానికి హైడ్రేషన్ చాలా ముఖ్యం. ఇతర పోషకాల మాదిరిగానే, నీరు మనుగడకు ముఖ్యమైనది. ప్రతిరోజూ కనీసం 8–10 గ్లాసుల నీరు త్రాగాలని సాధారణ సిఫార్సు. సరిపడా నీళ్లు తాగడం మాత్రమే ఆరోగ్యకరం కాదు. మనం నీటిని ఎలా తాగుతాం అనేది కూడా చాలా ముఖ్యం. మనమందరం నీటిని సేవించేటప్పుడు కొన్ని సాధారణ తప్పులు చేస్తాము మరియు అది మనల్ని ఇబ్బందులకు గురిచేస్తుంది. ఆ తప్పులు ఏమిటో ఈ పోస్ట్‌లో చూద్దాం. మీలో ఎంతమంది నిలబడి నీళ్లు తాగుతున్నారు? మనలో చాలా మంది రోజూ చేస్తుంటారు. మన ఇంటి పెద్దలు ఎప్పుడూ కూర్చొని నీళ్లు తాగాలని చెప్పడం వెనుక కారణం ఉంది. నిలబడి నీళ్ళు తాగడం వల్ల నరాలలో టెన్షన్ ఏర్పడుతుంది, ద్రవ సమతుల్యత దెబ్బతింటుంది మరియు అజీర్ణం కలిగిస్తుంది. ఆయుర్వేదం కూడా నిలబడి నీరు త్రాగకూడదని సిఫారసు చేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం, మీరు నిలబడి నీరు త్రాగినప్పుడు, అది కడుపు దిగువ భాగానికి వెళుతుంది మరియు ఇది మీకు పోషకాలను అందించదు.

చాలా సార్లు మనం ఆతురుతలో లేదా దాహంతో ఉన్నాము కాబట్టి మనం నీటిని త్వరగా మింగేస్తాము. ఇది మూత్రపిండాలు మరియు మూత్రాశయంలో కలుషితాలు చేరడానికి దారితీస్తుంది. మంచి జీర్ణక్రియ కోసం కొద్దిగా నీరు త్రాగాలి. అనేక ఆహారాలలో నీరు ఒక ముఖ్యమైన అంశం. అదనపు నీటిని తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఎటువంటి ఆధారాలు లేవు. అధిక నీరు హైపోనాట్రేమియాకు దారి తీస్తుంది, దీనిని నీటి మత్తు అని కూడా పిలుస్తారు, దీని వలన సోడియం స్థాయిలు చాలా తక్కువగా పెరుగుతాయి, ఫలితంగా మెదడు వాపు, మూర్ఛలు మరియు కోమా ఏర్పడుతుంది.చాలా బరువు తగ్గించే ఆహారాలు భోజనానికి ముందు నీరు త్రాగాలని సిఫార్సు చేస్తాయి, తద్వారా మీరు తక్కువ కేలరీలు తినవచ్చు. కానీ ఆయుర్వేదం ప్రకారం ఇది సరైన చర్య కాదు.



జీర్ణక్రియ పనితీరు కోసం ఒకరి కడుపు 50 శాతం ఆహారం, 25 శాతం నీరు మరియు 25 శాతం ఖాళీగా ఉండాలని ఆయుర్వేదం చెబుతోంది. తినే ముందు నీళ్లు తాగడం వల్ల పోషకాలు అందకుండా పోయి జీర్ణక్రియ దెబ్బతింటుంది. ఇది వికారం మరియు మలబద్ధకం కూడా కలిగిస్తుంది.

కృత్రిమ స్వీటెనర్లు బరువు పెరిగే ప్రమాదాన్ని పెంచుతాయి. ఇవి రిఫ్రెష్‌గా రుచి చూడవచ్చు కానీ నిజానికి మీ శరీరాన్ని నిర్జలీకరణం చేస్తాయి. మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడానికి ఉత్తమ మార్గం సాదా నీరు త్రాగడం. ఏదైనా అతిగా చేయడం ఎల్లప్పుడూ హానికరం. అధికంగా నీరు త్రాగడం చాలా హానికరం మరియు మీ శరీరంలో నీరు నిలుపుకోవడం మరియు తక్కువ సోడియం స్థాయిల కారణంగా ఉబ్బరం, నీరు నిలుపుకోవడం, ఉబ్బరం మరియు వాపు వంటి సమస్యలకు దారితీస్తుంది. అందువలన, ఇది మానవ శరీరానికి మరింత క్లిష్టంగా మారుతుంది. మీరు నిజంగా వర్కవుట్ చేయడానికి ముందు మరియు తర్వాత నీరు తాగుతున్నారా? కాకపోతే, వర్కవుట్‌కు ముందు మరియు తర్వాత తలనొప్పికి దారితీయవచ్చు కాబట్టి మీరు ఖచ్చితంగా నీటిని తాగడం అలవాటు చేసుకోవాలి. మీ వ్యాయామానికి 30–45 నిమిషాల ముందు, వర్కౌట్ సమయంలో మరియు మీ వ్యాయామం తర్వాత మిమ్మల్ని మీరు హైడ్రేట్‌గా ఉంచుకోవడానికి 30–45 నిమిషాల ముందు నీరు త్రాగాలని సలహా ఇవ్వబడింది.స్వచ్ఛమైన చర్మం, ఆరోగ్యకరమైన శరీరం మరియు బరువు తగ్గడంలో సహాయం కోసం వీలైనంత ఎక్కువ నీరు త్రాగాలని మనమందరం ఎప్పుడూ చెప్పాము. కానీ, వ్యాసం చదివిన తర్వాత, నీరు మంచిదని మీరు అర్థం చేసుకున్నారని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను, కానీ ఎక్కువ చేయడం ఎల్లప్పుడూ హానికరం. మీ శరీరానికి తగినంత నీటిని పొందడం చాలా ముఖ్యం, కానీ దానిని అతిగా తీసుకోవడం చాలా హానికరం. తక్కువ నీరు త్రాగడం నిర్జలీకరణానికి దారితీస్తుందనేది నిజమే కానీ ఓవర్‌హైడ్రేషన్ తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలను కలిగిస్తుంది. మీరు ఇప్పటి వరకు దీన్ని తయారు చేసి ఉంటే, ఖచ్చితంగా ప్రయత్నించండి మరియు మీ నీటి తీసుకోవడంపై కొంత నియంత్రణ కలిగి ఉండండి.

చాలా రోజుల శ్రమ తర్వాత, మనలో చాలా మంది చల్లటి నీటి బాటిల్ కోసం నేరుగా రిఫ్రిజిరేటర్‌కు వెళ్తారు. ఒక సాధారణ దృశ్యం, కానీ అది కలిగించే నష్టం గురించి మనకు చాలా తక్కువగా తెలుసు. ఆయుర్వేదం ప్రకారం, చల్లటి నీరు జీర్ణ ఉష్ణోగ్రత మరియు గ్యాస్ట్రిక్ రసాలను భంగపరుస్తుంది. ఇప్పుడు శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో శరీరం అదనపు శక్తిని వెచ్చించాల్సి వస్తుంది. అందువల్ల, ఆహారం జీర్ణం కావడానికి తగినంత శక్తి సులభంగా లభించదు. అలాగే, చల్లబడిన నీరు రక్తనాళాలను సంకోచిస్తుంది మరియు జీర్ణక్రియను అడ్డుకుంటుంది. ఇది మీ పదవ కపాల నాడి, వాగస్ నాడిని కూడా ప్రేరేపిస్తుంది, ఇది మీ హృదయ స్పందన రేటును తగ్గించడానికి బాధ్యత వహిస్తుంది. కాబట్టి, చల్లటి నీటిని తాగడం మానేయండి. ఆదర్శవంతంగా గది ఉష్ణోగ్రత వద్ద లేదా కొద్దిగా వెచ్చగా ఉండే నీటిని త్రాగాలి. గోరువెచ్చని నీరు మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు రక్త ప్రసరణను పెంచుతుంది మరియు మీ ధమనులను శుభ్రంగా ఉంచుతుంది.

# మీ అల్పాహారంలో అల్లం ఎందుకు చేర్చకూడదు?



అల్పాహారం చాలా ముఖ్యమైన భోజనం – ఇది మీ రోజును తయారు చేయవచ్చు లేదా విచ్ఛిన్నం చేయవచ్చు. మీ అల్పాహారమే మిమ్మల్ని రోజంతా ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది రోజంతా మిమ్మల్ని రిఫ్రెష్‌గా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. అలాంటి అల్పాహారం మన ఆరోగ్యానికి మంచిది. ఆ కోణంలో అల్లం గొప్ప ఆహారం. అల్లం మనకు అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

అనేక ఆహారాలలో అల్లం ఒక ముఖ్యమైన పదార్థం. ఒక కప్పు టీలో కొద్దిగా అల్లం కలుపుకుని తాగడం వల్ల మనం చాలా ప్రయోజనాలను పొందవచ్చు. ఈ కథనంలో మీరు మీ రోజువారీ అల్పాహారంలో అల్లం జోడించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుంటారు.అల్లం తరచుగా ఔషధ గుణాలు కలిగిన మసాలాగా పరిగణించబడుతుంది. రుచిని పెంచడానికి కూర, టీ మరియు కుకీలలో కూడా దీనిని ఉపయోగిస్తారు. ఇందులో శక్తివంతమైన ఔషధ గుణాలు కలిగిన అల్లం ఉంటుంది. వికారం మరియు మార్నింగ్ సిక్నెస్ చికిత్సలో ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుంది. కాబట్టి, మీరు కూడా ఉదయం పూట నిదానంగా మరియు శక్తి తక్కువగా ఉన్నట్లయితే, మీ అల్పాహారంలో అల్లం చేర్చండి. మీ ఆహారంలో అల్లం జోడించడానికి ఆసక్తికరమైన మార్గాల గురించి ఇక్కడ తెలుసుకోండి.మీ ఉదయపు కాఫీ కోసం మరింత రుచి చూడండి. కాఫీలో అల్లం కలిపి తాగడం వల్ల యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. అల్లంతో కాఫీ ఒక శక్తివంతమైన మిశ్రమం. ఎందుకంటే అవి రెండూ శక్తివంతమైన ఫ్రీ-రాడికల్స్. అలాగే మీ ఉదయం కాఫీలో అల్లం కలుపుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది.

మీ అల్పాహారంలో అల్లం జోడించడానికి ఇది ఒక సాధారణ మార్గం. అల్లం కలిపి ఒక కప్పు స్పైసీ స్పైస్ టీ తాగడం వల్ల వికారం, మోషన్ సిక్‌నెస్ మరియు ప్రెగ్నెన్సీ-ప్రేరిత మార్నింగ్ సిక్‌నెస్ నుండి ఉపశమనం పొందవచ్చు. ఫ్రూట్ జామ్‌కి బదులుగా, మరింత ఆరోగ్యకరమైన అల్లం జామ్‌కి మారండి. మీ అల్పాహారం పెళుసుగా ఉంటే, మీరు ఇప్పటివరకు పండ్ల జామ్‌ను రుబ్బుకుని తింటారు. కానీ, దీని పైన అల్లం జామ్‌తో తినండి. ఈ జామ్ మీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ అల్లం జామ్ బిస్కెట్‌ని బ్రెడ్ అని పిలిచే ఏదైనా టచ్‌తో తినవచ్చు. చక్కెర వేయకుండా బ్రెడ్ ముక్కలతో అల్లం గ్రైండ్ చేయండి. ఇది చక్కెరలో తక్కువగా ఉంటుంది మరియు క్లాసిక్ వాసన కలిగి ఉంటుంది. ఇది చిరుతిండికి తీపిని జోడిస్తుంది మరియు ఆనందించే భోజనంగా చేస్తుంది.

# ఆస్తమా ఉన్నవారికి ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!!



ఆస్తమా ఉన్నవారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తారు అన్న విషయం వాస్తవమే. అందుకే వారు కాలుష్యంలో ..దుమ్ము, ధూళిలో తిరగడానికి భయపడుతూ ఉంటారు. ఎందుకంటే ఈ ఆస్తమా ఎప్పుడు ..ఎలా వస్తుందో.. కూడా తెలియని పరిస్థితుల్లో మనిషి ప్రాణాలకి ముప్పును తీసుకొస్తుంది కాబట్టి.. తప్పకుండా ఈ ఆస్తమా రోగులు తగినన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. ఎప్పుడు ఏ సమస్య ఎలా చుట్టుముడుతుందో కూడా చెప్పడం చాలా కష్టం.. కాబట్టి ఆస్తమా వారు ముందు జాగ్రత్తగా ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని చెబుతున్నారు వైద్యులు. ఆస్తమా సమస్య ఉన్నవారికి ఈ శీతాకాలంలో వచ్చే చలిగాలి మహా చెడ్డది.. ఎందుకంటే శ్వాసనాళాల గొట్టాలను ఈ చల్ల గాలి మూసి వేస్తుంది . ఈ వ్యాధి యొక్క లక్షణాలను కూడా ప్రేరేపిస్తుంది. అందుకే మీరు కూడా ఒకవేళ ఆస్తమా సమస్యతో బాధపడుతున్నట్లైతే ఈ చల్లని శీతాకాలపు వాతావరణంలో వీలైనంతవరకు బయట తిరగకుండా ఇంట్లోనే ఉండడానికి ప్రయత్నం చేయండి.. ఇక ఎప్పుడైతే వెచ్చని వాతావరణం లో శరీరాన్ని ఉంచుతారో అప్పుడు ఆస్తమా లక్షణాలు కొంతవరకు కనుమరుగవుతాయి.

అలర్జీ.. ఆస్తమా అండ్ ఇమ్యునాలజీ అమెరికన్ అకాడమీ నివేదికల ప్రకారం విత్తనాలు, సోయా, వేరుశెనగలు ,గుడ్లు, గోధుమలు , ఆవు పాలు , చేపలు ఇలా చాలావరకు అలర్జీలను ప్రేరేపించే విధంగా వ్యవహరిస్తాయి. అందుకే ఈ పదార్థాలను అసలు తినకండి. ఇకపోతే ఆస్తమా చికిత్సకు ఉపయోగించే రెండు ప్రధాన రకాల మందులు ఏమిటంటే.. ఇన్ హెల్డ్ కార్టికోస్టెరాయిడ్స్ మందులు దీర్ఘకాలిక నియంత్రణ మందులు.. ఇక రెండో రకం ఆస్తమాను నియంత్రణలో ఉంచడానికి ఇన్హేలర్ అల్బుటెరోల్ వంటివి వేగంగా పని చేయడంతో పాటు త్వరగా ఉపశమనం కలుగుతుంది.. అంతేకాదు ఆస్తమా ఉన్నవారికి ఎక్కువ మందికి వెచ్చని గాలి మంచి ఉపశమనం కూడా కలిగిస్తుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేకుండా శ్లేష్మాన్ని తొలగించడానికి ఆవిరి స్నానం చాలా సహాయపడుతుంది. ఒకవేళ మరీ ఎక్కువైతే దగ్గర్లో ఉన్న నిపుణులను సంప్రదించడం తప్పనిసరి.

# షుగర్ ఉన్నవారికి అద్భుతంగా పనిచేసే వంకాయలు..

ప్రస్తుత తరుణంలో షుగర్ వ్యాధి బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అన్ని వయస్సుల వారు ఈ సమస్యతో బాధపడుతున్నారు. గత దశాబ్ద కాలంలో షుగర్ వ్యాధి గ్రస్తుల సంఖ్య భారీగానే పెరిగింది. ఇది అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. డయాబెటిస్‌లో 3 రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. టైప్ 1, 2లతోపాటు గర్భంతో ఉన్నప్పుడు మహిళలకు వచ్చే డయాబెటిస్ ఒకటి. అయితే వీటిల్లో టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్న వారి సంఖ్యే ఎక్కువగా ఉంటోంది. ఇన్సులిన్ నిరోధకత వల్లే ఈ సమస్య వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అధికంగా బరువు ఉండడం, అస్తవ్యస్తమైన జీవనశైలి, వ్యాయామం సరిగ్గా చేయకపోవడం, శారీరక శ్రమ అసలు లేకపోవడం.. వంటి కారణాల వల్ల టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. షుగర్ ఉన్నవారు అన్ని రకాలుగా మార్పులు చేసుకుంటేనే షుగర్ లెవల్స్ ను కంట్రోల్ చేయగలుగుతారు. ముఖ్యంగా తినే ఆహార పదార్థాల్లో ఫైబర్ అధికంగా ఉండాలి. దీంతో రక్తంలో చక్కెర నెమ్మదిగా కలుస్తుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఇందుకు గాను షుగర్ పేషెంట్లకు వంకాయలు ఎంతగానో మేలు చేస్తాయని చెప్పవచ్చు. వంకాయలు మన దేశంలో అన్ని ప్రాంతాల్లోనూ భిన్న రకాల రంగులు, సైజుల్లో లభిస్తున్నాయి. అందువల్ల వీటిని కొనుగోలు చేసి తినడం చాలా తేలికే. వంకాయలను రోజూ వారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది.

డయాబెటిస్ ఉన్నవారిలో తరచూ మూత్ర విసర్జనకు వెళ్లడం, సడెన్‌గా బరువు పెరగడం, త్వరగా అలసిపోవడం, ఇన్ఫెక్షన్లు రావడం, ఆకలి, దాహం విపరీతంగా ఉండడం




వంటి లక్షణాలు సహజంగానే కనిపిస్తాయి. షుగర్ పేషెంట్లకు వంకాయలు ఎంతగానో దోహదపడతాయి. షుగర్ లెవల్స్ ను తగ్గించేందుకు సహాయ పడతాయి. వంకాయల్లో పిండి పదార్థాలు ఎక్కువగా ఉంటాయని అనుకుంటారు. కానీ అది నిజం కాదు. కార్బొహైడ్రేట్లు చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల షుగర్ వ్యాధిగ్రస్తులకు వంకాయలు ఎంతగానో మేలు చేస్తాయని చెప్పవచ్చు. వంకాయలను తినడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. పైగా గుండె ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం పడదు. అందువల్ల వీటిని నిర్భయంగా తినవచ్చు. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ కూడా తక్కువే. అందువల్ల వీటిని తిన్న వెంటనే రక్తంలో షుగర్ లెవల్స్ పెరగవు. ఫలితంగా షుగర్ అదుపులో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు వంకాయలను తమ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. వంకాయలను తినడం వల్ల శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లు పెరుగుతాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కలిగే నష్టం నివారించబడుతుంది. ఈ క్రమంలోనే గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారు గుండె జబ్బుల బారిన పడే అవకాశాలు ఉంటాయి కనుక వంకాయలను తినడం వల్ల ఆ ముప్పు నుంచి తప్పించుకోవచ్చు.

## దేవుడికి ఏ నూనెతో దీపం పెడితే మంచిది?

దీపంలో ఉన్న నూనె మనలో దాగున్న అనేక దుర్గుణాలకి సంకేతం అంటారు పెద్దలు. అందులోని వత్తి మనలోని అజ్ఞానానికి ప్రతీక. ఎప్పుడైతే మనం భక్తి భావనతో మనలోని దీపాన్ని వెలిగిస్తామో.. నెమ్మదిగా మనలోని అజ్ఞానం హరించుకుపోతుంది. ఆ తర్వాత దుర్గుణాలన్నీ మాయమవుతాయి.. అందుకే ప్రతీ ఒక్క హిందువు వారంలో రెండురోజులైనా దేవుడి దగ్గర దీపం పెట్టడం మనం చూస్తూనే ఉంటాం. చాలా మందికి దీపారాధనకు ఏ నూనె వాడాలన్నది ఎదురయ్యే ప్రశ్న. అయితే మనం పూజించే దేవత, పొందాల్సిన ఫలాల పైన కూడా ఏ నూనె వాడాలన్న విషయం ఆధారపడి ఉంటుందంటారు విజ్ఞులు. దీపారాధనకి ఆవు నెయ్యి ఉపయోగిస్తే. ఆర్థిక సమస్యలు దూరం అవుతాయని ఓ నమ్మకం. అంతే కాదు.. ఆరోగ్యం, ప్రశాంతత, ఆనందం వెల్లివిరుస్తాయట.నువ్వుల నూనెతో చేసే దీపారాధన వల్ల మనల్ని వేధించే సమస్యలు, చెడు ప్రభావాలు, మనకు ఎదురయ్యే కష్టాలు తొలగిపోతాయి. అందుకే శని గ్రహ శాంతి కోసం ప్రయత్నించే వాళ్లు నువ్వుల నూనెని ఎక్కువగా ఉపయోగిస్తారు.కీర్తి, ప్రతిష్టలు పొందాలనుకునే వాళ్లు ఇష్టదైవాన్ని ఆముదంతో ఆరాధిస్తే మంచిది. ఇంటిలోని చెడు ప్రభావాలు తొలగించడానికి, గృహంలో శాంతిని నెలకొల్పడానికి.. పంచదీప నూనెతో దీపారాధన చేయాలి. ఈ దీపారాధన మనలోని చెడు ఆలోచనల్ని దూరం చేయడమే కాదు.. అనారోగ్యం, పేదరికాలను కూడా దరి చేరనివ్వదని పెద్దలు చెబుతారు. ఈ నూనెను కొబ్బరి లేదా నువ్వుల నూనె, ఆముదం, వేప నూనె, ఇప్ప నూనె, ఆవు నెయ్యి కలగలిపి తయారు చేస్తారు.





# కంటెంట్ ఉన్న క్లైమాక్స్ చాలు.. బొమ్మ హిట్టు..

ఏ సినిమాకైనా క్లైమాక్స్ కీలకం. అది బాగుంటే బొమ్మ బ్లాక్‌బస్టర్. అందుకే క్లైమాక్స్‌పైనే ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారు మన దర్శకులు. మరీ ముఖ్యంగా చివరి 5 నిమిషాల్లోనే సినిమాపై ఉన్న ఒపీనియన్ కూడా మారిపోయేలా క్లైమాక్స్ రాసుకుంటున్నారు. తాజాగా మరో సినిమాకు ఇదే చేస్తున్నారని తెలుస్తుంది. మరింతకీ ఏంటా సినిమా..? ఓ కథనే ఎలా మొదలుపెట్టాం అన్నది కాదు.. ఎలా ముగించాం అనే దాన్ని బట్టే దాని స్థాయి డిసైడ్ అవుతుంది. మన దర్శకులు కూడా దీనిపైనే ఫోకస్ చేస్తున్నారిప్పుడు. కావాలంటే మొన్న దివాళికి వచ్చిన క, లక్కీ భాస్కర్ సినిమాలనే తీసుకోండి. ఈ సినిమాలకు క్లైమాక్స్ ప్రాణం. మరీ ముఖ్యంగా క సినిమాకు క్లైమాక్స్ ఆయువు పట్టు. రెండున్నర గంటల క సినిమాలో చివరి 2 నిమిషాల్లోనే ట్విస్ట్ రివీల్ చేసారు దర్శకులు ద్వయం సుజీత్, సందీప్. వాళ్ల రైటింగ్‌కు ఫిదా అవ్వని ఆడియన్స్ లేరేమో..? ఆ క్లైమాక్స్ కారణంగానే సినిమా బ్లాక్‌బస్టర్ అయింది. మిగిలిన సినిమా అంతా ఎలా ఉన్నా.. చివరి 2 నిమిషాల వరకు కథను హోల్డ్ చేసారు దర్శకులు. ఇది కిరణ్ సబ్బవరం కెరీర్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్. అలాగే లక్కీ భాస్కర్ క్లైమాక్స్ కూడా అంతే. చివరి 5 నిమిషాల్లో వెంకీ అట్లూరీ మ్యాజిక్ చేసారు.హీరో 100 కోట్లు ఇచ్చేయడంతో కథ ముగిస్తే లక్కీ భాస్కర్ మంచి సినిమా అయ్యుండేది.. కానీ అక్కడ్నుంచే వెంకీ స్క్రీన్ ప్లే మ్యాజిక్ మొదలైంది. తాజాగా గేమ్ ఛేంజర్ క్లైమాక్స్‌నూ అలాగే డిజైన్ చేస్తున్నారు శంకర్. బేసిక్‌గానే అపరిచితుడు, రోబో, 2.0 లాంటి సినిమాల్లో క్లైమాక్స్ అదిరిపోతుంది. గేమ్ ఛేంజర్ వీటికి మించి ఉంటుందని తెలుస్తుంది. అదెలా ఉండబోతుందో తెలియాలంటే జనవరి 10 వరకు ఆగాల్సిందే.



# జైలర్ 2 వచ్చేస్తుంది

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ చిత్రంలో నటిస్తున్నారు. గత సెప్టెంబర్‌లో మొదలైన ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం విదేశాల్లో శరవేగంగా జరుపుకుంటుంది. నటుడు రజనీకాంత్‌తో పాటు నాగార్జున, శృతి హాసన్, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ షాహిర్, సందీప్ కిషన్ కూడా ఈ చిత్రంలో నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, తదుపరి చిత్రాన్ని 2025 మేలో విడుదల చేయనున్నట్టు సమాచారం. రజినీ 171వ సినిమాగా రాబోతున్న ఈ సినిమాను పూర్తిగా యాక్షన్, క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందిస్తున్నారు. ఇదిలా ఉంటే.. రజినీ కెరీర్ లో భారీ విజయాన్ని అందుకున్న సినిమా జైలర్. ఈ చిత్రానికి నెల్సన్ దర్శకత్వం వహించారు. తాజాగా జైలర్ 2కు సంబంధించిన అధికారిక ప్రకటనను డైరెక్టర్ నెల్సన్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన సమాచారం ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతోంది. నటుడు రజనీకాంత్ ప్రస్తుతం కూలీ చిత్రంలో నటిస్తున్నందున, తదుపరి చిత్రం 2025 మార్చిలో విడుదల కానుందని వార్తలు వచ్చాయి. దీని తర్వాత జైలర్ 2 2026 దీపావళికి విడుదల కానుంది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో 2023లో విడుదలైన జైలర్ సినిమాకు ప్రజల నుండి భారీ స్పందన లభించింది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రజనీకాంత్‌తో పాటు వినాయక్, రమ్యకృష్ణ, మైర్నా మీనన్, సునీల్, యోగి బాబు, తమన్నా నటించారు. రజనీకాంత్ 169వ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. యాక్షన్ ,క్రైమ్ కథాంశాలతో విడుదలైన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద రూ.600 కోట్లకు పైగా వసూలు చేసింది. అలాగే సినిమాలో నటి తమన్నా ప్రత్యేక పాటలో డ్యాన్స్ చేసింది. బియాండ్ బిలియన్ల మంది వీక్షకులను దాటింది. నేటికీ ఇంటర్నెట్‌లో ట్రెండింగ్‌లో ఉంది.



# మోహన్ బాబుకు చుక్కెదురు..!

## బెయిల్ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు.. నెక్స్ట్ ఏంటి..?

మీడియాపై దాడి, హత్యాయత్నం కేసులో నటుడు మోహన్‌బాబుకు చుక్కెదురైంది. మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది.. టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం మోహన్‌బాబు మళ్లీ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.. దీనిపై ధర్మాసనం సోమవారం విచారించింది. మోహన్‌బాబు ఇండియాలోనే ఉన్నట్టు అఫిడవిట్ దాఖలు చేశారు.. తన మనవరాలిని చూసేందుకు దుబాయ్ వెళ్లి తిరుపతి వచ్చినట్టు అఫిడవిట్‌లో మోహన్ బాబు పేర్కొన్నారు. మోహన్‌బాబు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆయన తరుపు లాయర్ వాదనలు వినిపించారు.. కాగా.. దీనిపై హైకోర్టు న్యాయమూర్తి స్పందిస్తూ.. మోహన్‌బాబు మెడికల్ రిపోర్ట్ చూపించాలని కోరారు. కాగా.. మోహన్ బాబు దాడిలో గాయపడిన జర్నలిస్ట్ రంజిత్ స్టేట్‌మెంట్‌ను జీపీ కోర్టుకు సమర్పించారు.. వాదనల అనంతరం బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. జల్‌పల్లిలోని ఇంట్లోకి తనను రానివ్వలేదంటూ మంచు మనోజ్ మీడియాను తీసుకుని ఆ ఇంటి దగ్గరికి వెళ్లారు. ఈ క్రమంలో ఆవేశంగా వచ్చిన మోహన్‌బాబు..తన స్పందన తీసుకోవడానికి ప్రయత్నించిన టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై తీవ్రంగా దాడి చేశారు. ఈ ఘటనలో మోహన్‌బాబుపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం మోహన్‌బాబు విజ్ఞప్తిని తోసిపుచ్చింది. మరోవైపు మోహన్‌బాబు, మనోజ్ వివాదంలో ఇప్పటికే పోలీసులు 3 లు నమోదు చేశారు. ఇక జర్నలిస్టుపై దాడి కేసులో సినీనటుడు మోహన్‌బాబుపై కేసు నమోదు చేశామని చట్ట ప్రకారం ఆయనపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.. తెలంగాణ డీజీపీ జితేందర్. జల్‌పల్లిలో మీడియాపై దాడి, హత్యాయత్నం కేసులో మోహన్‌బాబు ఇప్పటికింకా ఎంక్వయిరీ ఫ్రేమ్‌లోకి రాలేదు. డిసెంబర్ 24వ తేదీ వరకు ఆయనకు టైముంది. ఈ క్రమంలోనే హైకోర్టు బెయిల్ పిటీషన్ ను కొట్టివేయడంతో మోహన్ బాబు బుధవారం పోలీసుల విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని చెబుతున్నారు.



# అబ్బబ్బ.. ఏం వయ్యారం..!

ఎన్ని సినిమాలు చేసినా.. చాలామంది హీరోయిన్లకు స్టార్ స్టేటస్ అంత తొందరగా రాదు. ఆ హిట్ ఇచ్చే సినిమా పడితేనే గానీ.. ఆమె ఓవర్‌నైట్ స్టార్‌గా మంచి గుర్తింపు తెచ్చుకోలేదు. కానీ కొందరికి ఆ ఒక్క హిట్టు చిత్రం పడినా.. అదృష్టం కలిసిరాదు. ఆ కోవకు చెందిన భామ.. ఈ అమ్మడు. సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఏడాది అవుతోంది. బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అందుకుంది. అయితేనేం ఈ ముద్దుగుమ్మకు అదృష్టం కలిసిరాలేదు. మరే సినిమా అవకాశాలు ఇంకా తలుపు తట్టలేదు. మరి ఇంతకీ ఆ అప్సరస మరెవరో కాదు సంగీర్తన విపిన్.

కేరళకు చెందిన ఈ కుట్టి.. గతేడాది 'నరకాసుర' అనే చిత్రంతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఆశించినస్థాయిలో విజయం సాధించలేకపోయింది. దీంతో తమిళంలో 'హిగుటా', 'కదువెట్టి' అనే రెండు చిత్రాల్లో నటించింది. ఇవి కూడా సంగీర్తనకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టలేదు. అలాగే ఈ ఏడాది తెలుగులో చేసిన 'ఆపరేషన్ రావన్' చిత్రం కూడా ఫెయిల్ అయింది. అయితేనేం ఆ తర్వాత తెలుగులో సుహాస్ సరసన 'జనక అయితే గనక' అనే సినిమా సంగీర్తనకు హిట్ ఇవ్వడమే కాదు.. ఓవర్‌నైట్‌లోనే స్టార్ స్టేటస్ తెచ్చిపెట్టింది. ఈ సినిమాలో అమ్మడి నటనకు మంచి మార్కులు పడటమే కాదు.. వరుసగా అవకాశాలు వచ్చిపెడతాయని అందరూ అనుకున్నారు. కానీ అమ్మడికి హిట్ దక్కినా అదృష్టం కలిసిరాలేదు. మరే ఆఫర్స్ తలుపు తట్టలేదు. కాగా, సోషల్ మీడియాలో ఈ అప్సరస ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. లేట్ ఎందుకు మీరూ ఓ లుక్కేయండి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332